RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :15 | గురువారం 03 అక్టోబర్ 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in


అంగరంగ వైభవంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

# చౌకబారు రాజకీయం!

సినీ పరిశ్రమలో చాలా మంది విడాకులకు కేటీఆరే కారణం. ఎంతో మంది జీవితాలతో ఆడుకున్నారు. నాగచైతన్య సమంత విడాకులకు కేటీఆరే కారణం. ఎన్ కన్వెన్షన్ విషయంలోనే ఇది జరిగింది. అలాగే.. మరో హీరోయిన్ రకుల్ త్వరగా వివాహం చేసుకోవడానికి కూడా కేటీఆర్ వైఖరే కారణం.

- అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ.. కేటీఆర్‌పై మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలు
- సమంత విడాకులు, డ్రగ్స్,ఫోన్ ట్యాపింగ్‌తో బ్లాక్ మెయిల్ ఆరోపణలతో కలకలం
- సురేఖ మాటలు సరికాదంటూ రాజకీయ, సినీ ప్రముఖుల నుంచి విమర్శలు
- రాజకీయాల కోసం సినీ పరిశ్రమ మహిళలపై దుష్ప్రచారం చేయొద్దంటూ మండిపాటు
- కొండా సురేఖ మెడలో నూలు దండ వేసిన ఘటనపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోలింగ్‌తో వివాదం మొదలు
- బట్టలూడదీసి కొడతామన్న సురేఖ.. ఫినాయిల్‌తో నోరు కడుక్కోవాలన్న కేటీఆర్
- అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై సురేఖ ఆక్షేపణీయ వ్యాఖ్యలు
- తీవ్రస్థాయిలో విరుచుకుపడిన బీఆర్ఎస్ శ్రేణులు.. లీగల్ నోటీసు ఇచ్చిన కేటీఆర్



**హైదరాబాద్,మనసాక్షి:** తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తాజాగా చేసిన సంచలన వ్యాఖ్యలపై నటుడు ప్రకాష్ రాజ్ ఘాటుగగా స్పందించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని టార్గెట్ చేస్తూ హీరోయిన్స్ సమంత , రకుల్ ప్రీత్ సింగ్ పేర్లని ప్రస్తావించడంపై ఆయన భగ్గుమన్నారు.

మంత్రి సరైన సాక్ష్యాధారాలు లేకుండా హీరోయిన్ల పేర్లు ప్రస్తావించడంపై ఆయన 'ఎక్స్ ఖాతా ద్వారా అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ సిగ్గులేని రాజకీయాలు? సినిమాల్లో నటించే ఆడవాళ్ళంటే చిన్న చూపా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కొండా సురేఖ చేసిన షాకింగ్ కామెంట్స్, ఆమె కామెంట్స్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతున్నాయి. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై హీరో అక్కినేని నాగార్జున స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను అని నాగార్జున అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నిరాధర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడడం బాధాకరమని

మిగతా 2లో


2లో

## డబ్బుల కోసంమే మూసీ సుందరీకరణ

హైడ్రాను నడిపిస్తున్నదే రాహుల్ గాంధీ

మీడియాతో చిట్‌చాట్‌లో కెటిఆర్ విమర్శలు


2లో

## మంత్రి సురేఖ బేషరతు క్షమాపణలు చెప్పాలి

బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్


2లో

మూసీ బాధితులకు అండగా

## బిజెపి పోరాటం

నేటి నుంచే కార్యాచరణ ఉంటుంది

మూసీ బాధితులను పరామర్శించిన కిషన్ రెడ్డి

రాష్ట్రంలో చేనేత రంగానికి తిరిగి

## పూర్వ వైభవం

చేనేత ప్రదర్శనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


2లో

- ప్రజలు ఇందులో విరివిగా పాల్గొనాలి
- స్వచ్ఛభారత్ స్ఫూర్తిని బలోపేతం చేద్దాం
- విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్‌లో ప్రధాని మోడీ


2లో

## ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

## ప్రశాంత్ కిశశోర్ జన్ సురాజ్ పార్టీ



న్యూఢిల్లీ,**మనసాక్షి:**ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కొత్త రాజకీయ పార్టీని బుధవారం అధికారికంగా ప్రారంభించారు. 'జన్ సురాజ్ పార్టీ' పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. తమ పార్టీ రెండేళ్లుగా క్రియాశీలంగా ఉందని, ఎన్నికల సంఘం నుంచీ ఆమోదం పొందిందని వెల్లడించారు. దీంతో బిహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుందని అన్నారు. కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించాం. అయితే.. ఈ పార్టీకి నాయకత్వం మాత్రం నా చేతుల్లో లేదు. రెండేళ్లుగా దీని కోసం శ్రమించిన వారే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా బిహార్ ప్రజలు ఆర్జేడీ లేదా జేడీయూ లేదా భాజపాకు మాత్రమే ఓటు వేస్తున్నారు.



## గాంధీ, శాస్త్రిలకు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,మనసాక్షి: గాంధీ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. బాపూఘాట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, పొంగులేటి, తుమ్మల, సీనియర్ నేత విహెచ్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు. అలాగే అక్కడ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇకపోతే లాల్‌బహద్దూర్ శాస్త్రి జయంతి కూడా కావడంతో సిఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో నివాళి అర్పించారు.

# డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే

నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:,మనసాక్షి:** కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన ప్రక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందు పర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించినరెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు.. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.





## మూసీ బాధితులకు అండగా బిజెపి పోరాటం

**హైదరాబాద్:** హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ గురువారం ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. ఆయన వెంట బిజెపి నేత మురళీధర్ రావు తదితరులు ఉన్నారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు

ముందుకు రావాలని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని కిషన్ రెడ్డి అన్నారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు.

## రాష్ట్రంలో చేనేత రంగానికీ తిరిగి పూర్వ వైభవం

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగానికీ తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కమ్మ సంఘంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను మంత్రి తుమ్మల బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాత్మ గాంధీ జయంతి రోజు చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో విదేశీ వస్తు బహిష్కరణ సందర్భంగా దేశ ప్రజల గౌరవాన్ని కాపాడింది చేనేత వృత్తిదారులేనని గుర్తు చేసుకున్నారు. ఆధునిక యంత్రాల ప్రవేశంతో తీవ్రతలు ఎదుర్కొంటున్న పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న చర్యలతో తోడు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## డబ్బుల కోసంమే మూసీ సుందరీకరణ



**హైదరాబాద్:** డబ్బు సంచుల కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అనుమతిచ్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రాహులే వెనకుండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్ పంపిస్తున్నారని ఆరోపించారు. హైడ్రాను నడిపిస్తోంది సీఎం రేవంత్‌రెడ్డి కాదని.. రాహుల్ గాంధీయేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. కేవలం డబ్బు కోసమే మూసీ ప్రాజెక్టును చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. మూసీ లూటిఫికేషన్ అనికేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై డీపీఆర్ కాదు.. ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు.

మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారు..? అని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సీఎం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కేటీఆర్ విమర్శించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డి కాదు.. రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు.

రాహుల్ వెనుకుండి పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే మూసీ ప్రాజెక్టును రాహుల్ చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు.. మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడుతా. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి.. కానీ బాధితుల కష్టాలు పట్టవా.. అని కేటీఆర్ నిలదీశారు.

## మంత్రి సురేఖ బేషరతు క్షమాపణలు చెప్పాలి

**బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్**



హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆమె బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను పోస్టుతో జతపరిచారు. బాధ్యతగల మంత్రిగా దిగజారి మాట్లాడడం మంచిది కాదు. కొండా సురేఖపై జరిగిన ట్రోలింగ్‌ను ఒక మహిళగా ఖండించాం. కానీ, ఇవాళ సినీ పరిశ్రమలో ఉన్న మహిళలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవి. ఒక మహిళగా మరో మహిళను కించపరిచేలా మాట్లాడడం బాధాకరం. తనపై ఎవరో ట్రోల్ చేస్తే కేటీఆర్‌కు ఆపాదించడం, వ్యక్తిగతంగా దూషించడం సరైంది కాదు. సీఎం రేవంత్ రెడ్డి మమ్మల్ని కామెంట్ చేసినప్పుడు తాము మహిళలమన్న విషయాన్ని కొండా సురేఖ మరిచారా అని ప్రశ్నించారు.మంత్రి కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలి. లేదంటే పరువునష్టం దావా వేస్తాం. భారాసకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కేటీఆర్‌పై సురేఖ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు.

మహిళా మంత్రులను అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. సినీ పరిశ్రమను కించపరిచే విధంగా కొండా సురేఖ మాట్లాడారని ఘాటుగా స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యల పట్ల మహిళగా సిగ్గుపడుతున్నా. రాష్ట్ర మంత్రి అన్న స్థాయిని మర్చిపోయి ఆమె మాట్లాడుతున్నారు. వారి నోళ్లను యాసిడ్‌తో శుభ్రం చేయాలి. కేటీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం. హైడ్రాతో పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్‌ను కాపాడుకోవడం కోసమే కొండా సురేఖ, సీతక్కతో మాట్లాడిస్తున్నారని అన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ ఆరోపణలు గుప్పిస్తూ.. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. అటు రాజకీయ వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో చర్చనీయాంశమయ్యాయి. మంత్రి

వ్యాఖ్యలను ఇప్పటికే హీరో నాగార్జునతో పాటు ప్రకాశ్ రాజ్ ఖండించగా.. తాజాగా నటి హేమ కూడా స్పందించింది. మిగతా రంగాల్లో పనిచేసే ఆడవారికి ఎలా అయితే గౌరవం ఇస్తున్నారో.. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా గౌరవం ఇవ్వాలని ఆమె అన్నారు. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా ఆత్మగౌరవం ఉంటుందని వ్యాఖ్యానించారు. సినిమా పరిశ్రమలోని మహిళలకు కూడా గౌరవం ఇవ్వాలని అన్నారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై ఆమె స్పందించారు.

# చౌకబారు రాజకీయం!



ఆమె అన్నారు. ఎక్స్ వేదికగా స్పందించిన సబితా ఇంద్రారెడ్డి.. మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ గారి అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా? వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి మహిళగా మీరు ఆలోచించినారా? బాధ్యతగల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడటం బాధాకరమని సబిత పేర్కొన్నారు. సురేఖమ్మ, మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది. కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయం. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు, తిరిగి ఆస్కారం ఇవ్వకూడదు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలి.. సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని కొండా సురేఖకు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మరోవైపు బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి రాథోడ్,మాలోత్ కవితలు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలపై కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు తదితర అఘాయిత్యాలపై ఏనాడూ

మాట్లాడని మంత్రి కొండా సురేఖ కెటిఆర్‌పై బట్టకాల్చి మీదవేయడం దారుణమని అన్నారు. వెంటనే క్షమాపణలు చెప్పి, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో సినీ తారల కుటుంబాలను అవమాన పరిచారని అన్నారు. హీరో నాగచైతన్య విడాకులకు కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నేత వై సతీశ్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. విడాకులకు కేటీఆర్ కారణమని.. సమంత చెప్పిందా..? నాగచైతన్య చెప్పిండా నీకు..? అని కొండా సురేఖను వైఎస్సార్ సూటిగా ప్రశ్నించారు. మొన్న ఎడ్సిన ఏడ్పు ఈ చిల్లర మాటలు మాట్లాడేటప్పుడు గుర్తు రాలేదా? అని వైఎస్సార్ అడిగారు. ఒక స్త్రీ ని చూస్తే అమ్మ అని అనేలా ఉండాలి కానీ నీ అమ్మ అని అనేలా ఉండకూడదని చెప్పారు. మూసీ ప్రక్షాళన కాదు ముందు మీ నోర్లు ప్రక్షాళన చేసుకోవాలి. నేను ఆడదాన్ని ఏడవొచ్చు, తిట్టొచ్చు, ఏదైనా చేయొచ్చు అనుకుంటే చూస్తూ ఊరుకోరు. మీడియా నన్ను మర్చిపోయింది.. వార్తల్లో ఉండాలి అని ఈ డ్రామాలు చేస్తున్నట్టుంది. మీకున్న పదవి వాడుకొని మంచి పనులు చేసి అటు మీడియాని ఇటు ప్రజలను మెప్పించుకోండి అని వైఎస్సార్ విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే మంత్రి కొండా సురేఖ దొంగ ఏడుపులు.. పెడబొబ్బలు దేనికి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమెపై ఎవరు మాట్లాడలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇదే సోషల్ మీడియాలో మాపైన ట్రోలింగ్ పేరుతో దాడి జరగడం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కొండా సురేఖ గతంలో ఉచ్చ ఆగడం లేదా అని అనలేదా..? ఇంకా ఆమె గతంలో మాట్లాడిన బూతు మాటలు గుర్తు తెచ్చుకోవాలి. గతంలో ఇదే కొండా సురేఖ మాట్లాడిన వీడియోలు పంపిస్తా మీకు కావాలంటే.. ఇదే కొండా సురేఖ హీరోయిన్ల ఫోన్లు టాప్ చేశారని కామెంట్లు చేశారు. ఆమె ఆరోపణలు చేసిన వాళ్లు మహిళలు కాదా? వాళ్లకు మనోభావాలు ఉండవా? మాపైన

అడ్డగోలు ఆరోపణలు చేసినప్పుడు మా ఇంట్లో ఉన్న మహిళలు బాధపడలేదా? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ మీకు, మంత్రులకు పంపిస్తా.. వెంటనే ముఖ్యమంత్రి

నోటిని ఫినాయిల్ వేసి కొండా సురేఖ, మంత్రులు కలిసి కడగాలి అని కేటీఆర్ సూచించారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

**న్యూఢిల్లీ:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతమవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా తమంతతాముగా పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, కానీ వాటిని చూసి మనమెప్పుడూ పారిపోలేదు. ధైర్యంగా ముందుకు సాగుతున్నాం, వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది మహాత్మాగాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రల సీఎంలు,

ప్రభుత్వాలు వచ్చినా.. స్వచ్ఛ్‌ఇండియా సాకారం కాలేకపోయేది. కానీ కోట్ల మంది భారతీయుల వల్ల అది సాధ్యపడిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే



కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని అంటూ అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోంది. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతోంది. దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కల సాకారం కావడానికి వెయ్యి మంది మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్ర మోదీలు సరిపోరని, ఇది ప్రజా ఉద్యమమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, అంతమాత్రాన మనం వాటి నుంచి దూరంగా పారిపోమని మోదీ స్పష్టంచేశారు. సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి, వాటిని అధిగమిస్తామని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల ఓ సానుకూల పోటీ దేశంలో నెలకొని ఉన్నదని చెప్పారు. కొందరు ఇప్పటికీ స్వచ్ఛభారత్ ను హేళన చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ వాపోయారు. స్వచ్ఛ భారత్ ప్రభుత్వ కల కాదు? దేశ ప్రజల కల కావాలన్నారు. తనకు పూర్తి విశ్వాసం ఉందని.. అనుకున్నది సాధిస్తామన్నారు. మహిళలకు ఉన్నంత సంస్కారం పురుషులకు లేకుండా పోతుందని.. బహిర్భూమి విషయంలో పురుషుల ప్రవర్తనే దీనికి నిదర్శనమన్నారు. స్వచ్ఛతను సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. స్వచ్ఛతకు ర్యాంకులు కేటాయించడం వల్ల సంస్థలు పోటీ పడి మరీ పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌ను ప్రారంభించినపుడు చాలా మంది విమర్శించారు. ఇప్పుడు దాని ఫలితాలు ఏంటో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని మోదీ అన్నారు. ఈ మిషన్‌లో మీడియా పాత్రను కూడా ఈ సందర్భంగా మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముందు గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పించారు.

## తొలగించిన కార్మికులను పనిలోకి తీసుకోవాలి

విశాఖపట్టణం: విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల దీక్షకు దిగారు. చంద్రబాబు నలభై ఎనిమిది గంటల్లో 4200 మంది స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోనేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే నిరాహారదీక్ష ప్రారంభిస్తానని హెచ్చరించారు. కూర్మనపాలెం స్టీల్ ప్లాంట్ దీక్ష శిభిరంలో కార్మికుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. దీక్షా శీబిరం వద్ద రోడ్డుపై బైఠాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసన తెలిపారు. కనీసం నోటీసు ఇవ్వకుండా కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తుండటం దారుణమని.. నిర్వాసితులకు ఉద్యోగాలిస్తామని ఇవ్వకుండా రోడ్డున పడేశారని మండిపడ్డారు. కనీసం కాంట్రాక్ట్ పనులు చేసుకోనే వీలులేకుండా చేశారని.. ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీనేనని.. కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో లేకపోవడంతో ప్రైవేటీకరణకు సిద్ధమయ్యారని ఆరోపించారు. కేంద్రానికి భూముల మీద కన్ను ఉంది.. ప్రైవేటీకరణ చేస్తే లాక్కోవచ్చుని కుట్ర చేస్తోందన్నారు. స్టీల్ ఎ÷-లాంట్ కార్మికులకు ఇప్పటి వరకు ఎటువంటి భరోసా ఇవ్వడం లేదని.. కనీసం రా మెటీరియల్ కొనుక్కోనే పరిస్థితి కూడా ఉక్కు పరిశ్రమకు లేదన్నారు. పాలకుల నిర్వాకం వల్లే ఎ÷-లాంట్ ను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. నష్టాల సాకును చూపి ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని.. చంద్రబాబు, జగన్ ఎటువంటి భరోసాను ప్లాంట్ కార్మికులకు చేయడం లేదని ఆరోపించారు. చిత్తశుద్ధితో ఆదుకునే ప్రయత్నం ఎవరూ చేయడం లేదని.. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ ఒక మిలియన్ టన్నుల ను కూడా ఉత్పత్తి చేయలేని దుస్థితిలో ఉందన్నారు. జగన్ స్టీల్ ఎ÷-లాంట్ నష్టాల్లో ఉందా అని అడిగారట అని ఆయనకు ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. ఇక చంద్రబాబు మాటలు తప్ప చేతలు ఉండవన్నారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు శిబిరానికి రావాలని.. 14 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు భోరాసాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేస్తున్నామని, స్టీల్ ఎ÷-లాంట్ స్పష్టమైన వైఖరిని చంద్రబాబు ప్రకటించాలన్నారు. స్టీల్ ఎ÷-లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందించకపోతే నిరాహార దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని అవసరమైతే ఢిల్లీలో అయినా చేస్తామన్నారు. స్టీల్ ప్లాంట్ నుచి ఇటీవల నాలుగు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారు.

# బాపూజీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు జయంతి వేడుకలు.

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, అక్టోబర్ 02, మనసాక్షి :**



ప్రపంచానికి అహింస, సత్యాగ్రహాన్ని ప్రభోదించి, శాంతిమంత్రమే హక్కుల సాధనకు పోరాటమార్గమని నిరూపించిన ఘనులు మహాత్మ గాంధీ అలాగేఅలాగే జై జవాన్, జై కిసాన్ అంటూ దేశ దృక్కోణాన్ని మార్చిన దార్శనికుడు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీర్తించారు.
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత ఫరూక్ నగర్ లో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని 20 వార్డులో గల గంజ్ రోడ్డులో గల మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఇలా విగ్రహాలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గాంధీజీ చేతిలోని భగవద్గీత ఈ దేశానికి ఊతమని ఉదహరించి, స్వతంత్ర భారతం కోసం ఆంగ్లేయులను ఎదురించి, భరతమాత సంకెళ్లు తెంచిన మన జాతిపిత మహాత్మా గాంధీకి నమస్సుమాంజలి ఘటించుకుంటూ.. ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు అంటూ ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే జై జవాన్, జై కిసాన్ అంటూ దేశ దృక్కోణాన్ని మార్చిన దార్శనికుడని, ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు ఆధ్యుడని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ చీమ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, యాదయ్య యాదవ్, కొంకల్ల చెన్నయ్య, పి.రఘు, అగ్గనూరు బస్వం, చెంది తిరుపతి రెడ్డి, బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ ఖాన్, విజయకుమార్ రెడ్డి, హైదర్ గోరి, గంగమోని సత్తయ్య, దిలీప్, నక్క బాలరాజ్, అర్జున్ లక్ష్మణ్, రాజేందర్ రెడ్డి, మహబూబ్, నందిగామ శంకర్, నీలకంఠ, మన్నె రవి, సయ్యద్ ఖదీర్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి





**మిర్యాలగూడ, అక్టోబర్ 2, మన సాక్షి :**

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో మహాత్మా గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆయన క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాగర్ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగర్ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ప్లాస్టిక్ కవర్స్ నిషేధం పై కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరితో ప్లాస్టిక్ కవర్స్ నిషేధించడం పై ప్రమాణం చేయించారు. అనంతరం స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య,
గాయం ఉపేందర్ రెడ్డి,
ముదిరెడ్డి నర్సిరెడ్డి, స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమడబోయిన అర్జున్, శాగ జలంధర్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, తలకొప్పుల సైదులుతదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గం ఆచరణీయం

**మిర్యాలగూడ,అక్టోబర్ 02, మన సాక్షి:**



స్వతంత్ర సాధన కోసం మహాత్మ గాంధీ సూచిన శాంతియుత మార్గం ఆచరణీయమని,ఆ మార్గం ద్వారా ఎలాంటి సమస్యలైన సాదించుకొవచ్చని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుదవారం మిర్యాలగూడలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ సూచించిన శాంతి మార్గం ప్రపంచ దేశాలు ఆచరిస్తున్నాయని చెప్పారు. గాంధీ ఆశయ సాధనకు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి రవీందర్ నాయక్, నాయకులు మధు నాయక్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ శ్రేణు,లు ఘనంగా గాంధీ, శాస్త్రిల జయంతి, నివాళులు.

**నివాళులర్పించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, అక్టోబర్ 02, మనసాక్షి :**



ఈ తరానికే కాదు ఏ తరానికైనా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఇలాంటి మహనీయులే ప్రజలకు ఆదర్శమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిలు కొనియాడారు. అక్టోబర్ 2 పురస్కరించుకొని మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతులను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గంజ్ రోడ్డులో గల మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, ప్రముఖ సీనియర్ నేత నాగిళ్ల గోపాల్ గుప్తా, బీఆర్ఎస్ స్థానిక కౌన్సిలర్లు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ.. అహింస ఆయుధంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ కీలకపాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, సీనియర్ నేతలు నాగిళ్ల గోపాల్ గుప్తా, యాదవ చారి, వంకాయల నారాయణరెడ్డి, ఈట గణేష్, సుధీర్, రవి యాదవ్, కౌన్సిలర్లు మహేశ్వరి, పిల్లి శారద శేఖర్, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, కానుగు అనంతయ్య, జూపల్లి శంకర్, చిన్న, పాండురంగారెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్, మురళి యాదవ్, గౌస్ జానీ, చెన్నయ్య, సునీల్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్ కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**ముదిగొండ అక్టోబర్ 2: మన సాక్షి )**



మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ సునీత ఎల్జిబెత్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి అలాగే లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ఇరువురి చిత్ర పటాలకు పూల మాలలు వేసి రెవిన్యూ సిబ్బంది ఆర్ఐ ప్రసన్న కుమార్ తో కలిసి ఘన నివాళులు అర్పించారు.. అనంతరం తహాశీల్దార్ సునిత మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. అలాగే జై జవాన్ జై కిసాన్ నినాదంతో జవాన్లు, రైతుల గుండెల్లో ధైర్యం నింపిన మాజీ ప్రధాన మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు భారత్ రత్న లాల్ బహదూర్ శాస్త్రి అని భారత జాతి గుర్తుంచుకోవాల్సిన ఆదర్శ నేత అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, ఆర్ఏ సత్యానందం, అటెండర్ హారిక తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ , ఆశయాలను భావితరాలకు అందించాలి.

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్.**

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 02 మనసాక్షి :-**

మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఆర్డీవో మధుమోహన్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ౌ% శాంతి, అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ... స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ తదితర ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదన్నారు. మనమంతా గాంధేయ మార్గంలో ముందుకు వెళ్లి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. మహాత్ముడి ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్. సి. కార్పొరేషన్ ఈ డి ఖలీల్,సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, డీ పీ ఆర్ ఓ ఎం. ఏ రషీద్, వ్యసాయ అధికారి జాన్ సుధాకర్,కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది,వార్డెన్ మాసూద్,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**ముదిగొండ (అక్టోబర్ 2 మన సాక్షి )**



:మండల పరిధిలోని మల్లారం , పెద్ద మండవ గ్రామాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సభ అలాగే గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎమ్ ప్రమీల దేవి, ఆశా వర్కర్స్, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొనడం జరిగింది..

# తడ్కల్ లో అంగన్వాడి భవనం నిర్మించాలి

**కంగ్టి, అక్టోబర్ 02, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ శిథిలవస్థకు చేరిందని గ్రామపంచాయతీ కార్యదర్శి జ్ఞాన్ దేవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ కమిటీ హాల్ కూల్చివేసి అక్కడ అంగన్వాడి భవనాన్ని నిర్మించాలని ఎస్సీ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. 3వ అంగన్వాడి కేంద్రానికి భవనం లేకపోవడంతో ఆ స్థలంలో నూతన అంగన్వాడి భవనం నిర్మించాలని కోరారు. అనంతరం కార్యదర్శి జ్ఞాన్ దేవ్ మాట్లాడుతూ .. ఐసిడిఎస్ సూపర్వైజర్ కు చరవాణిలో మాట్లాడి అంగన్వాడి భవనం నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు, పెద్ద మల్లారెడ్డి, మనోహర్, వీరేశం, జైపాల్, గంగారం, మారుతి, ఎస్సీ కమిటీ సభ్యులు ఉన్నారు.

# అహింసతోనే స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ:

**జగిత్యాల అక్టోబర్3,(మన సాక్షి)**




మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవీంద్ర కుమార్,రంగారెడ్డి,ఎస్ బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, ఆర్ ఐలు రామక్రిష్ణ , వేణు, ఆర్ ఎస్ ఐ లు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని మేల్కొల్పిన గొప్ప మహనీయుడు మహాత్మా

**మిర్యాలగూడ, అక్టోబర్ 02, మన సాక్షి:**

మిర్యాలగూడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడు...తన సత్యాగ్రహంతో భారతజాతినే కాకుండా ప్రపంచాన్ని మేల్కొల్పిన గొప్ప మహనీయుడు మహాత్మాగాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి తులసి రామ్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, జక్క నాగేశ్వరరావు, అంజి యాదవ్, శ్రీకాంత్, రాజ్ కుమార్, మహేష్, అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**శంకర్‌పల్లి: అక్టోబర్ 02: మన సాక్షి**



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 13వ వార్డులో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న రూ. 3.6 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్లు వాణి ప్రకాష్, చంద్రమౌళి, రాధా బాలకృష్ణ, నూర్జహా బేగం తౌఫిక్, కోఆప్షన్ సభ్యులు మహమూద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన బీసీ సంఘం నాయకులు

**మిర్యాలగూడ, అక్టోబర్ 02, మన సాక్షి:**



మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి. లోకేష్ ని బీసీ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళి యాదవ్, ఉట్లపల్లి మాజీ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నాచారం,అక్టోబర్02,మన సాక్షి**



గాంధీ జయంతి సందర్భంగా నాచారం బాబా నగర్ లోని బాలగంగాధర్ తిలక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవా, భాస్కర్, మహేష్,దీప, కిషోర్, గోపి, రహీం, నాగరాజ్,రవి, నాగరాజ్, స్వామి, లక్ష్మి, కృష్ణవేణి, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

**శంకర్‌పల్లి: అక్టోబర్ 02: (మన సాక్షి):**




బుధవారం గాంధీజీ జయంతి సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపాల్టీ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ అహింసా మార్గంతోనే దేశానికి స్వాతంత్రం సాధించామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో గాంధీ జయంతి వేడుకలు

**రామగిరి అక్టోబర్ 02 (మన సాక్షి):**



రామగిరి మండలంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య. ఈ సందర్భంగా రామగిరి లావణ్య మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి స్పూర్తి ప్రదాత, సత్యాగ్రహమే ఆయుధంగా, అహింస మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ, స్వతంత్ర అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ ఎం పి టీ సీ గణపతి, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు కండే పోశం, మైధం వరాప్రసాద్, శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మక్క జ్ఞాపకార్థకంగా బతుకమ్మ సంబరాలు

**కొల్చారం, అక్టోబర్ 02, మన సాక్షి**



ఉద్యమ నాయకురాలు దివంగత నేత సోమన్నగారి లక్ష్మక్క జ్ఞాపకార్థకంగా ప్రతి సంవత్సరం నిర్వహించే బతుకమ్మ పండుగ ఉత్సవాలను మండల కేంద్రమైన కొల్చారంలో భారీ బతుకమ్మ ను ఏర్పాటు చేసి టీపీసీసీ డెలిగేట్, రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, మండల నాయకుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మక్క జ్ఞాపకార్థంగా బతుకమ్మ పాటల సీడిని విడుదల చేశారు. అనంతరం సోమన్నగారి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ లు మాట్లాడుతూ ప్రపంచంలో పువ్వులతో పూజింపబడే పండుగలు ఎన్నో ఉన్నప్పటికీ పువ్వులనే దేవతలుగా కొలిచే గొప్ప సంస్కృతికి నిదర్శనంగా ఈ పండుగను జరుపుకుంటామని అన్నారు. సోమన్నగారి లక్ష్మక్క బతికుండగా తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసిందని, లక్ష్మక్క జ్ఞాపకాలు నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని, లక్ష్మక్క జ్ఞాపకంగా భారీగా తయారు చేసినటువంటి బతుకమ్మను తొమ్మిది రోజులపాటు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోబతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ చొరవతోనే వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సోమన్నగారి రచన రెడ్డి,నాయకులు మధుసూదన్ రెడ్డి, మరెల్లి అనిల్, గౌండ కృష్ణ, అశోక్, మన్నే శ్రీనివాస్,గడ్డమీది నర్సింలు, సావిత్రి రెడ్డి,మంద నాగులు,పాండు నాయక్,బండి రమేష్,అల్లు మల్లా రెడ్డి,వెంకట్ రెడ్డి,లక్ష్మి పతి, బండి మల్లేశం, దుర్గేష్ గౌడ్, రాములు,రాకేష్, శ్రీనివాస్, యాదగిరి, నవీన్ ప్రభాకర్, అంత్యయ్య, భూమయ్య, కృష్ణ, దశరథ్,పాండరి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**నేలకొండపల్లి, అక్టోబర్ 2 మన సాక్షి:**



నిరుపేద కుటుంబానికి భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ప్రతినిధులు ఆర్థిక సహాయం అందించారు. మండలం లోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన గుర్రాల చంద్రహాస్-పుల్లమ్మ దంపతులకు సోసైటీ ప్రతినిధులు బుధవారం ఆర్థిక సహాయం చేశారు. దేవరశెట్టి లక్ష్మణావు రూ.5 వేల నగదు ను అందించగా...సోసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్ నిరుపేదలకు వస్త్రాలు, దుప్పట్లు, నిత్యవసర సరుకులు అందించారు. వారి సొంతంగా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం ను అందించినందుకు స్థానిక మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ ప్రతినిధులు తెల్లగొర్ల లింగస్వామి,, గంజికుంట్ల వెంకన్న, దండా రవీందర్, చిలకల భూషయ్య, గ్రామ పెద్దలు బిందె పటేల్, కర్ల బాలస్వామి, చింతమళ్ల తిరపయ్య, యశోద, -మాధవి, వెంకటరమణ, గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

**నేలకొండపల్లి, అక్టోబర్ 2 మన సాక్షి:**



అనుమానస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం లోని అమీనాబాద్ గ్రామానికి చెందిన లక్ష్మణవు (32) అనే యువకుడు బుధవారం నేలకొండపల్లి మండలం లోని సుర్దేపల్లి సమీపంలో అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. వ్యవసాయ కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న లక్కణవు రోజు మాదిరిగానే పనులకు వెళ్లి వస్తానని చెప్పి మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. అయితే ఒంటి పై దెబ్బలు ఉండటంతో పాటు, కాలిన గాయాలు ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద కొట్టి చంపారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతి పై అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ట్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో పోస్టుమార్టమ్ ను నిర్వహించారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

**ధర్మారం,అక్టోబర్, 2, మన సాక్షి**

ధర్మారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి సేవలను కొనియాడిన లయన్స్ ఇంటర్నేషనల్ 320 జి రీజనల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ డాక్టర్ కామనీ శ్రీనివాస్, కార్యదర్శి ఎండి ముజాహిద్, రీజినల్ కార్యదర్శి పుచ్చకాయల మునిందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ 3 నాడెం శ్రీనివాస్, చింతపండు నర్సింగం, కొత్త మోహన్, మిట్టపల్లి చంద్రకాంతరెడ్డి, ఈగం ప్రసాద్, అక్కినపల్లి చంద్రయ్య

పాల్గొన్నారు ఈరోజు గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా , ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్, తన్నీరు రాజేందర్ ,జోన్ చైర్మన్ కామిని శ్రీనివాస్ గార్ల నేతృత్వంలో స్థానిక గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి తదుపరి సూర్య నర్సింగ్ హోమ్ నందు , ఆస్పత్రిలో గల పేషెంట్లకు ఫ్రూట్స్ మరియు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ముజాహిద్, ట్రెజరర్ కట్ట రమేష్, రీజియన్ సెక్రెటరీ మునిందర్ రెడ్డి, విపి3 నాడెం శ్రీనివాస్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చింతపండు నర్సింగం సార్,చంద్రయ్య, కొత్త మోహన్ , ఈగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీవరేజ్ సమస్యలను శాశ్వత పరిష్కారం :

**శేరిలింగంపల్లి (అక్టోబర్ 02)మన సాక్షి**




సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు, ఇంకుడు గుంతల నిర్వహణపై 90 రోజుల ప్రత్యేక డ్రైవ్ ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. అక్టోబర్ 2 నుంచి డిసెంబర్ 31 వరకు సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు మరియు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా జలమండలి నిర్వహించనున్న 90 రోజుల స్పెషల్ డ్రైవ్ ను బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ ఆయన మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ ను నేటి నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్నారని తెలిపారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల స్థితి, సామర్థ్యం పరిశీలిన, అవసరమైతే వాటి సామర్థ్యం పెంచడం, కాలం చెల్లిన పైపు లైన్ల మార్పు,నిత్యం పొంగే మ్యాన్ హోళ్లను గుర్తించి, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం లాంటివి చేస్తారని చెప్పారు. ఎయిర్ టెక్ మిషన్లతో ప్రత్యేక సీవరేజ్ బృందాలు రోజూ రంగంలోకి దిగి క్షేత్ర స్థాయిలో పనిచేస్తాయని వెల్లడించారు.మొదటి మూడు నెలల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో ను 30 శాతానికి తగ్గించేందుకు కార్యచరణ అమలుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు.సేవరేజ్ ఓవర్ ఫ్లో, ఇంకుడు గుంతల నిర్మాణంపై స్పెషల్ ఫోకస్ పెడతామని స్పష్టం చేశారు. వర్షం నీరు వృథాగా పోతున్నాయి వాటిని భూగర్భ జలాలు గా మార్చు కోవాలని ఉద్దేశ్యానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. వర్షం నీరు బయటికి పోకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, అపార్ట్మెంట్స్,కాలనీలు అందరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జలమండలి మేనేజర్ నరేందర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, కైలాష్ సింగ్, ప్రకాశ్ ,బాబ్లు సింగ్,శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లోకేందర్ రెడ్డి,చంద్ర శేఖర్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# కంగ్టి ఎంపీపీ ఆఫీసులో గాంధీకి నివాళి

**కంగ్టి, అక్టోబర్ 02, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులు మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళి అర్పించారు. ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి ఎంపీడీవో సత్తయ్య, డిఎల్‌పిఓ సంజీవరావు, ఎంపీఓ సుభాష్ తదితరులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాత్మ గాంధీజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నర్సింలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

**" తడ్కల్ లో గాంధీ జయంతి వేడుకలు "**

మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేద్దాం మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవడమే మనం మహాత్ముడికి ఇచ్చే ఘనమైన నివాళి అని కార్యదర్శి జ్ఞాన్ దేవ్ అన్నారు. కంగ్టి మండల తడ్కల్ గ్రామపంచాయతీలో మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు, పెద్ద మల్లారెడ్డి, మనోహర్, వీరేశం, జైపాల్, గంగారం, జలిల్ రుస్తుం, గ్రామపంచాయతీ కరోబార్ సాయి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**" సర్దార్ తండా గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో సత్తయ్య "**

కంగ్టి మండలంలోని సర్దార్ తండాలో గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో కంగ్టి మండల ఎంపీడీవో సత్తయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులకు సంబంధించి రైతులకు కావాల్సిన పనులు గురించి వివరించారు. 2024-25 సం" కావాల్సిన పనుల గురించి చర్చించారు.

**" గాంధీ జయంతి.. మొక్కలు నాటిన ఎంపీడీఓ "**

కంగ్టి మండలంలోని సర్దార్ తండాలో గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో కంగ్టి మండలం ఎంపీడీవో సత్తయ్య పాల్గొన్నారు. గ్రామ సభ అనంతరం గాంధీ జయంతి నాడు ఎంపీడీఓ, టీఏ, సెక్రటరీ మొక్కలు నాటారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో పనిలో భాగంగా తండా పరిధిలో మొక్కలు నాటి వాటిని ప్రతికేవిధంగా నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్తయ్య, టీఏ శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ ఉన్నారు.

**" తడ్కల్ లో గ్రామసభ కార్యదర్శి జ్ఞాన్ దేవ్ "**

తడ్కల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా

గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి జ్ఞాన్ దేవ్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024- 25 సంవత్సరంకుగాను నిర్వహించవలసిన పనులపై గ్రామసభలు చర్చించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు, పెద్ద మల్లారెడ్డి, మనోహర్, వీరేశం, జైపాల్, గంగారం, జలిల్ రుస్తుం, కరోబార్ సాయి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు



**చింతపల్లి,అక్టోబర్ 02,మన సాక్షి:**

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీ క బతుకమ్మ పండగని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండగ అని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వూరే లక్ష్మణ్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్లు పేర్కొన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహిళలు పెద్ద ఎత్తున ఎంగిలి పువ్వు బతుకమ్మలు ఒక్క దగ్గర చేర్చారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు.మన తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతి సాంప్రదాయాలకు బతకమ్మ పండగ మహిళలకు ఒక పెద్ద పండగ అని వారు పేర్కొన్నారు. 9 రోజులు ఈ బతుకమ్మ వేడుకలు గ్రామ గ్రామాన ఉత్సాహంగా ఉల్లాసంగా మహిళలు తీరో క్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో నిర్వహించడం మన సంస్కృతి సాంప్రదాయానికి నిదర్శనం అన్నారు.మండలంలో గ్రామ గ్రామాన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సాంప్రదాయ పాటలను పాడుతూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి దేవాలయాల ముందు గ్రామ ముఖ్య కూడళ్ల యందు ఈ బతుకమ్మ వేడుకలు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మల కోసం మహిళలు ఆడుకునేందుకు పలు గ్రామాల పెద్దలు గ్రౌండ్ స్థలాలను శుభ్రపరచి మైక్ శట్లన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వివిధ పార్టీల నాయకులు, మహిళలు, ఆడపిల్లలు పాల్గొని ఆటపాటల్లో మునిగి తేలారు.

## వీసీల నియామకాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

**మిర్యాలగూడ, అక్టోబర్ 02, మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన వైస్ ఛాన్స్ లర్లను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సామాజిక న్యాయం పాటించి జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ఐదు యూనివర్శటీలకు వీసీలను నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే,ఎంపీ టికెట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి నీతి, నిజాయితీ

అనుభవం కలిగిన వారినీ వీసీలుగా నియమించి విశ్వ విద్యాలయాల ప్రతిష్టను కాపాడాలని అన్నారు.బందు ప్రీతి,రాజకీయ అండదండలు ఉన్న వారిని గాకుండా ఉన్నత విలువలు గలవారిని వీసీలుగా నియమించాలని లింగం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ని కోరారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జగిత్యాల అక్టోబర్3,(మన సాక్షి)**




జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలలో

**ముదిగొండ (అక్టోబర్ 2: మన సాక్షి)**



మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి దేగల సురేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ అలాగే గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ శ్రీధర్ స్వామి హాజరై మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి భారత జాతికి స్వేచ్ఛా,స్వాతంత్ర్యం అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్రోద్యమంలో అహింస, శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆయన భారతదేశం నుండి బ్రిటిష్ పాలకులను పారదోలిన గొప్ప అహింసా వాది మహాత్ముడని,ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడేందుకు యువత కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ బాండ్ లను అందజేసి వారిని శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అజ్గర్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్,వార్డు మెంబర్లు సయ్యద్ రఫీ, మార్తి వీరయ్య,నాయకులు శ్రీను,పురుషోత్తం,రాజు,రామకృష్ణ,స్వరూప పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 2 మన సాక్షి :**



జాతిపిత మహత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ కార్యాలయంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, హనుమంతరావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... గాంధీ ఆశయాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# మహాత్ముడి ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి

**సూర్యాపేట,అక్టోబర్ 02,మన సాక్షి:**

అహింస అనే ఆయుధంతో భారతదేశానికి బ్రిటీష్ పాలకుల నుంచి విముక్తి కల్పించి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహాత్మా గాంధీ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డిలు అన్నారు. మాత్మ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని గాంధీ విగ్రహంతో పాటు గాంధీ పార్కులో గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి




చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రతి గడపకు పథకాలు అందేలా తోడ్పాటును అందిస్తుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పథకాలను సద్వినియోగం చేసుకొని అండగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో పయనించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, లక్ష్మి మకట్లాల్, వేములకొండ పద్మ, కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, అమ్జాద్ అలీ, పంతంగి దశరథఉన్నారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

**రామసముద్రం సెప్టెంబర్ 02, మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మట్లవారిపల్లె ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని స్రవంతి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లె మండలం సీటీఎంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లాస్థాయి హాకీ పోటీల్లోని బాలికల విభాగంలో అండర్-17 స్థాయిలో విద్యార్థిని రాణించినట్లు తెలిపారు. నవంబరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

# మహాత్మ ఆశయాలను నిజం చేసే విధంగా పని చేద్దాం..!

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**నల్లగొండ ,అక్టోబర్ 02, మన సాక్షి:**



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డీ నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.ఆంగ్లేయుల పాలన నుండి అహింసాహిత మార్గంలో సత్యాగ్రహం ద్వారా దేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా సత్యాగ్రహం ప్రాముఖ్యతను చాటిచెప్పిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని కలెక్టర్ అన్నారు. గ్రామ స్వరాజ్యానికై ఆయన కన్న కలలు నిజం చేసేందుకు జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు.

ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఒక కుటుంబ డిజిటల్ కార్డును ఇవ్వాలన్న ఉద్దేశంతో పైలెట్ పద్ధతిన చేపట్టిన కార్యక్రమం గురువారం నుండి నల్గొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక మున్సిపాలిటీ, ఒక గ్రామ పంచాయతీలో పైలెట్ పద్ధతిలో సర్వే నిర్వహించనున్నామని తెలిపారు. ఇందుకుగాను సర్వే బృందాలు ఎంపిక చేసిన గ్రామాలు , మున్సిపాలిటీలలో పర్యటించనున్నాయని, ప్రజలు వారి వారి ఆధార్ కార్డు తో సహా, అందుబాటులో ఉండి వారి కుటుంబ వివరాలను తెలియజేయాలని కోరారు. ప్రస్తుతం ఆధార్ కార్డు వ్యక్తిగతంగా మాత్రమే ఉపయోగపడుతున్నదని, ఆధార్ కార్డు లాగే కుటుంబం మొత్తానికి కుటుంబ డిజిటల్ కార్డు ఉపయోగపడాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జ్ ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు గాంధీ విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు.

అంతకుముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి .పూర్ణచంద్ర గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణ చంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు , కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .

# గాంధీజీ అడుగుజాడల్లో నడుద్దాం




**శేరిలింగంపల్లి (అక్టోబర్ 02)మన సాక్షి**

జాతిపిత మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా మియాపూర్ లోని మక్తా మహబూబ్ పేటలో మహాత్మా గాంధీ విగ్రహానికి డీసీ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన దేశంలో పుట్టడం మనందరం చేసుకున్న పుణ్యఫలితం. అహింసా సత్యాగ్రహం అన్న రెండు గొప్ప ఆయుధాలు ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావులు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, ఏఎంఓహెచ్ రవి కుమార్ , ఎస్ ఆర్ పి లు కనకరాజు, మహేష్ ,నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ కన్న కలల సాకారమే లక్ష్యం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు అక్టోబర్ 02 మనసాక్షి:**

దేశ స్వాతంత్రోద్యమంలో శాంతి మార్గాన్ని ఎంచుకొని ప్రజా చైతన్యంతో దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పిబిసి బోర్డు మెంబర్ ఠాకుర్ బాలాజీ సింగ్ పీసీసీ సభ్యులు అయిల్లా శ్రీనివాస్ గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతూ అహింస అనే రెండు నినాదాలతో గాంధీ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు.ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనంజయ,శేఖర్ గౌడ్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ ఖాద్రి, ఖలీల్,జిల్లా నాయకులు కృష్ణ నాయక్,వస్పుల శ్రీశైలం, అబ్దుల్ అలీం,అబ్దుల్ ఖాదర్, అప్పం శీను,శివలింగం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు,పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, సురేష్ నాయక్,దేవరశెట్టి మహేష్,ఎంగలి ప్రసాద్, రహీం,కరీం,రఫీ,అశోక్,కాలే మల్లయ్య,గాజుల సురేష్, రాజ్య నాయక్,శీను నాయక్, పర్వతాలు వెంకట్ రెడ్డి,షాబుద్దీన్ నాయక్,లు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం నిల్వపై కఠిన చర్యలు

**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు అక్టోబర్ 02 మనసాక్షి:**



ఆమనగల్లు రక్షకభట నిలయ పరిధిలో ఎక్సైజ్ కేసులలో పట్టు బడిన మద్యాన్ని బుధవారం ధ్వంసం చేసినట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు.ఎక్సైజ్ శాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న మద్యాన్ని గ్రామాలకు దూరంగా అటవీ ప్రాంతానికి తరలించి నట్లు చెప్పారు.అనంతరం 42000 మద్యన్ని ధ్వంసం చేసి మద్యం నిల్వ ఉంచిన నిందితులపై 10 కేసులు చేసినట్లు స్థానిక ఎస్ఐ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రక్షక బాటుల బృందం, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నేటి నుండే డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం



**- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వెల్లడి**

**నల్లగొండ, అక్టోబర్ 02, మన సాక్షి:**

వ్యక్తులకు ఆధార్ కార్డు ఉన్నట్లే కుటుంబానికి కూడా ఒక కార్డు ఉండాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కుటుంబ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు నిర్ణయించిందని ,ఇందులో భాగంగానే గురువారం నుండి పైలెట్ పద్ధతిన జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక మున్సిపల్ వార్డు, ఒక గ్రామంలో సర్వేను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను సర్వే బృందాలు శ్రద్ధతో, జాగ్రత్తగా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహించవద్దని ఆయన కోరారు. బుధవారం నల్గొండ లోని ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ కుటుంబ డిజిటల్ కార్డు సర్వే బృందాల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు ఎన్నో పథకాలకు తప్పనిసరి అయిందని,ఇది వ్యక్తికి మాత్రమే ఉపయోగపడుతున్నదని, అలా కాకుండా కుటుంబానికి కూడా ఒక కార్డు ఎందుకు ఉండకూడదు అన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పైలట్ పద్ధతిన ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు . ఈ విషయమై కుటుంబ డిజిటల్ కార్డు అమలు చేస్తున్న రాష్ట్రాలలో రాష్ట్రస్థాయి సీనియర్ అధికారుల బృందాలు అధ్యయనం చేశాయని ఆయన తెలిపారు.కుటుంబ డిజిటల్ కార్డు సర్వే లో భాగంగా ముందుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక చిన్న మున్సిపల్ వార్డు,అలాగే చిన్న గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని,గురువారం ఉదయం 9 గంటలకు సర్వేను ప్రారంభించి 5 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఈ నెల 7 లోపు సర్వేను పూర్తిచేసి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. 150 గృహాలకు ఒక సర్వే బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో తహసిల్దార్ , ఎంపీడీవో ,పట్టణ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, మండల స్థాయిలో అందుబాటును బట్టి మండల అధికారులు, ఒక ఫోటోగ్రాఫర్ చొప్పున బృందంలో నలుగురు ఉంటారని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా ప్రతి కుటుంబానికి ఒక కార్డు ఇవ్వాలన్నది ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ తెలిపారు. సర్వే నిర్వహించేందుకు సర్వే బృందాలకు ముందుగానే

ఆయా గ్రామం, మున్సిపల్ వార్డుకు సంబంధించిన బేస్ డేటాను ఇవ్వడం జరుగుతుందని, దాని ప్రకారం సర్వే నిర్వహించాలని సూచించారు. ఆయా మున్సిపల్ వార్డులు, ఎంపిక చేసిన గ్రామంలో సర్వే నిర్వహించే విషయాన్ని ప్రజలకు ముందుగానే విస్తృతంగా తెలియజేయాలని, టాం టాం వేయించాలని,5 రోజులు సర్వే నిర్వహిస్తామని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంస్థల టీ. పూర్ణచంద్ర , అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, నల్గొండ ఇన్చార్జ్ ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్లు , తహసిల్దారులు, ఎంపీడీవోలు, సర్వే బృందాల సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# దుర్గామాత మండపాల దగ్గర భద్రతపరమైన సూచనలు పాటించాలి.

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 02 మనసాక్షి :-**



దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులతో బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దుర్గామాత విగ్రహాల దగ్గర 24ఙ7 వాలంటీర్స్ తప్పకుండా ఉండాలని, మంటపాల దగ్గర భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని, డీజే లు పెట్టడానికి అనుమతి లేదన్నారు. రాత్రి 10:00 గంటల తర్వాత మైకులు బంద్ చేయాలని సూచించారు. దుర్గ మాతను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్ పాటించాలని, ఎవరైనా అపరిచిత వ్యక్తులు మంటపాల దగ్గర అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో ఎలాంటి మతపరమైన పోస్టులు పెట్టరా కానీ మండపాల నిర్వహకులకుఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.ఐ. గాయత్రి, దుర్గామాత మండపాల ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 14 న జల్సా ఏ సీరతున్ నబి..!

**దేవరకొండ,అక్టోబర్ 02 ,మన సాక్షి :**

దేవరకొండ ఈద్గా కమిటీ మదర్సా మిస్బా ఉల్ ఉలుమ్ ఆధ్వర్యంలో 34వ ( జల్సా ఏ సీరతున్ నబి - 2024 ) కార్యక్రమం ఈ నెల 14 న నగరంలోని స్థానిక అక్సా మస్జిద్ లో నిర్వహిస్తున్నట్లు దేవరకొండ ముఫ్తి మహ్మద్ జావిద్ హుస్సేన్ మరియు ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మక్కా మస్జిద్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... గత 33 సంవత్సరాలుగా జల్సా ఏ సీరతున్ నబి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ యేడాది 34వ జల్సా ఈ నెల 14వ తేదీన నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా 3 వేల మంది ముస్లిం సోదర, సోదరీమణులు ప్రజలు పాల్గొంటారని అన్నారు. హైదరాబాద్ తో పాటు ఇతర రాష్ట్రాల నుండి ముఖ్య అతిధులు.. మత పెద్దలు హాజరై మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర.. మరియు ప్రపంచ శాంతి అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ నెల 14న సోమవారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఈ కార్యక్రమం కోసాగుతుంది అన్నారు.. అదేవిధంగా జల్సా కు విచ్చేయు ప్రతి ఒక్కరికీ భోజన ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు.. కార్యక్రమంలో 40 మంది వాలంటీర్లు పని చేస్తారని..

మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.. జల్సా కు తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు..ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి యండి ఇలియస్ పటేల్, గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు మహ్మద్ సాలర్ ఖదీర్.. మహ్మద్ షబ్బీర్, సభ్యులు.. ఖాజా మైనోద్దీన్, మహ్మద్ సలీం, మహ్మద్ అఫ్రోజ్, జాఫర్ ఖాన్, సయ్యద్ జామిన్ అలీ, సయ్యద్ దస్తగిర్, యస్ కె బురాన్, యండి ముజీబ్, అజ్మత్, సయ్యద్ అజీజోద్దీన్, హమీద్, నజీర్, మహ్మద్ షఫీ, ఇస్మాయిల్, షాహ్బాజ్, ఖైసర్, ఇల్యాస్ బాబా, సయ్యద్ మంజూర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా ఆశయ సాధనతో ముందుకు వెళ్లాలి

**చింతపల్లి,అక్టోబర్ 02,మన సాక్షి:**



భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో శాంతియుతంగా అనేక ఉద్యమాలు నిర్వహించి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని చింతపల్లి మండల మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మణులు అన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ లో ని మర్రిగూడ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ భారతదేశానికి చేసిన సేవలను కొన్ని యాడారు. వారి ఆశయ సాధనలో నేటి యువత ముందుకు వెళ్లాలని సూచించారు.అనంతరం పండు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అంగిరేకుల గోపాల్ ,ఆర్యవైశ్య సంఘ నాయకులు, సీతారాములు, పోలిశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల కృష్ణ గౌడ్, ఇడుకుళ్ళ రాము, హరి ప్రసాద్, మని దాస్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన మాజీమార్కెట్ కమిటీ చైర్మన్.

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 02 మనసాక్షి :-**



ఉన్నత చదువుల నిమిత్తం యూకే ( లండన్ )వెళ్తున్న జిల్లా కేంద్రానికి చెందిన మల్లెపల్లి సాయి చరణ్ రెడ్డి ని బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్ సన్మానించారు. విదేశాలలో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని బండి వేణుగోపాల్ సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కష్టపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్ ( టింకు), అనిల్, మైనార్టీ నాయకులు మైనోద్దీన్ పాల్గొన్నారు.

## కొమ్మలలో గాంధీ జయంతి వేడుకలు

**అర్వపల్లి,అక్టోబర్ 02,మన సాక్షి:**



మండల పరిధిలోని కొమ్మాల గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రత్యేక అధికారి బిక్ష నాయక్, హెల్త్ అసిస్టెంట్ సరస్వతి, కార్యదర్శి నారాయణమూర్తి, మహిళా సంఘం నాయకురాలు శిగ యాదమ్మ, అంగ న్వాడి, ఆశ కార్యకర్తలు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొ న్నారు, గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## సహజ సిద్ధ పద్ధతులతో చీడ పీడల నివారణ

**నడిగూడెం,అక్టోబర్ 02,మన సాక్షి :**



సహజ సిద్ధ పద్ధతులతో చీడ పీడలను నివారించవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపయ్య తెలిపారు. బుధవారం చాకిరాల లో పలువురి రైతుల వరి పొలాలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు, తాటాకు తెగులు, సుడి దోమ, అగ్గి తెగులు, పాము పొడ తెగులు ఆశించి నష్ట పరుస్తున్నాయన్నారు. కాబట్టి వీటి నివారణకు ఎలాంటి రసాయన మందులు వాడకుండా మనకు అందుబాటులో లభించే వేప ఆకు ద్రావణం, వేపాగింజల ద్రావణం, నీమస్త్రం, బ్రహ్మాస్త్రం,తూటికాడ కాషాయం, ఆవు మూత్రం పేడ ఇంగువ ద్రావణం, పుల్లటి మజ్జిగ ద్రావణం పిచికారీ చేసి సమర్థవంతంగా నివరించవచ్చాన్నారు. ప్రతి ఈ పద్ధతులను ఒక పెద్ద మడి లేదా ఒక అర ఎకరంలో పాటించి కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అల్వల రమణయ్య, అరుణ, వేముల బుచ్చయ్య, మాతంగి స్వామిబాబు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల కు ప్రణాళిక

స్పెషల్ అధికారి ఎమ్మార్వో సునీల్ రెడ్డి.

**కురవి అక్టోబర్ 2 మన సాక్షి:**



మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీలోని ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాయతీలోని జరిగిన ఉపాధి హామీ గ్రామసభకు స్పెషల్ అధికారి ఎమ్మార్వో సునీల్ రెడ్డి,అధ్యక్షతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వీరబాబు,ఎంపీఓ ఎం.డి,గౌస్,ఆధ్వర్యంలో మండల ఉపాధిహామీ ఈ.సి, కైలా,పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి గ్రామసభ మంగళవారం నిర్వహించిన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వీరబాబు మాట్లాడుతూ...ఈ గ్రామ సభలో గ్రామ అభివృద్ధి ప్రణాళికల గురించి,ఉపాధి హామీ పనులను గుర్తించి ప్రణాళిక తయారు చేయుట గురించి చర్చించడం జరిగింది.గ్రామంలో అవసరమైన పనులను పంచాయతీ నిధులనుండి గుర్తించుటకు అందరినుండి సలహాలు సూచనలు స్వీకరించడం జరిగింది.అట్టి పనులను గుర్తించి నవంబర్ 30వ,తేదీన గ్రామసభ నిర్వహించి గ్రామ అభివృద్ధి పనులను,ఉపాధి హామీ పనులను గుర్తించి ప్రణాళికను ఆమోదించి ఉన్నతాధికారులకు పంపవలసిందిగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవిరే ఆమోహన్ రావు,పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్,,మాజీ సర్పంచ్ తుకారం నాయక్,బాదే వీరభద్రం,వీరన్న మిరియాల లక్ష్మయ్య ,,తదితర ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

**నల్లగొండ ,అక్టోబర్ 02 ,మన సాక్షి:**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక రామగిరిలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. గాంధీ సూచించిన మార్గంలో నడవాలని అహింసతోనే అన్ని సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**నల్లగొండ, అక్టోబర్ 02, మన సాక్షి:**




గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బ్రాంచ్ , లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ సంయుక్తంగా దుప్పలపల్లి గ్రామంలో గల సాయి చైతన్య వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆశ్రమంలో గల వృద్ధులకు పండ్లు, దుప్పట్లు, చెద్దర్లు అలాగే వారికి ఫ్రీగా మెడికల్ క్యాంపు నిర్వహించి తగిన మందులు సిరప్, చుక్కల మందులు ఇచ్చి, వారికి రక్త పరీక్షలు చేసి షుగర్ టెస్ట్ నిర్వహించడం జరిగినది.వృద్ధాశ్రమంలో ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనిత రాణి, వృద్ధులకు మనోధర్యాన్ని కలిగించి మేమున్నామని భరోసా భరోసా ఇచ్చారు.లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ ఈ వృద్ధాశ్రమాన్ని నడపడంలో వారి యొక్క పాత్ర డాక్టర్ యొక్క పాత్ర గురించి చెప్పినారు.ఐఎంఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్ పుల్లారావుమాట్లాడుతూ గాంధీయవాదాన్ని గాంధీ తాత మన దేశానికి తెచ్చిన స్వాతంత్ర పోరాటాన్ని, అహింసా వాదాన్ని యువత గుర్తు పెట్టుకొని వారి దారిలో యువత ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హరినాథ్ డాక్టర్ పుల్లారావు రవీందర్ రెడ్డి, శోభ,మహేష్, పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నడిగూడెం,అక్టోబర్ 02,మన సాక్షి :**



జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలం లోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం,పోలీస్ స్టేషన్, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో,ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో గల గాంధీజీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, పలు పార్టీలకు చెందిన నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వారు చేసిన సేవలను కొనియాడుతూ వారి ఆశయాలకు అనుగుణంగా యువత పనిచేయాలని కోరారు. ఈ జయంతి వేడుకల్లో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎస్సై జి అజయ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలరావు, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘ నాయకులు వందనపు మోహన్ రావు, గజ్జి అప్పారావు, బోనగిరి ఉపేందర్, వందనపు కృష్ణయ్య, వందనపు దయాకర్, కొండా వెంకన్న, దివ్వెల శ్రీను,వివిధ పార్టీలకు చెందిన నాయకులు గుండు శ్రీనివాస్, కాసాని వెంకన్న, గుండు విజయ రామారావు, కాసాని శివలింగం,షేక్ జలీల్,దున్న లింగయ్య, దున్న రాజు, వల్లెపు శ్రీను, కాసాని శివకృష్ణ పల్లపు తిరుమలేష్, కాసాని సతీష్,మాతంగి మాధవరావు, దున్నా ప్రవీణ్,శ్రీరాముల వీరస్వామి, గంటేపంగు సైదులు,బొడ్డు నరేష్, కొత్తూరు శ్రీను, మామిడి విక్రమ్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్ లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితులు కలిసి అన్నదానం చేయడం అభినందనీయం

డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

**సూర్యాపేట,అక్టోబర్ 02,మన సాక్షి:**



స్నేహితులంతా ఒక్కటై మహాలయ అమావాస్య రోజున అన్నదానం చేయడం అభినందనీయమని పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ లు అన్నారు. మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని బ్లూ సి కేఫ్ సమీపంలో గుండా వెంకన్న మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. స్నేహితులంతా కలుసుకొని వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమాజసేవలో పాలుపంచుకోవాలని తమకు చేతనాయినంతలో పేదలకు సహాయం చేయాలని కోరారు. వెయ్యి మందికి అన్నదానం ఏర్పాటు చేసిన గుండా వెంకన్న మిత్ర బృందాన్ని వారు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా, సంతోషిమాత దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మణపల్లి మురళీధర్, సుమన్ యువసేన అధ్యక్షులు గుండా వెంకన్న, గుండా వెంకన్న మిత్ర బృందం గోపారపు రాజు, బొల్లం సురేష్, రాము, సతీష్, రాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆజాద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు బైరు శైలేందర్ ఎలిమినేటి అభినయ్, వేములకొండ పద్మ, చింతమల్ల రమేష్, పోల గాని బాలు గౌడ్, గందూరి రమేష్, తదితరులు ఉన్నారు.

# ఇంకుడు గుంతల నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ :

ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

**శేరిలింగంపల్లి (అక్టోబర్ 02)మన సాక్షి**



సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీగా మార్చడమే లక్ష్యంగా అక్టోబర్ 2 నుంచి 90 రోజుల స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.సీవరేజ్ పైప్ లైన్ల వ్యర్థాల తొలగింపు , ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం పనులను 90 రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీ నగర్ కాలనీలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , రాగం నాగేందర్ యాదవ్, జలమండలి జీఎం బ్రిజేష్ కుమార్, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్వహణపై డిసెంబర్ 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నామని, వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే సీవరేజ్ సమస్యలపై.. నిత్యం పొంగే మ్యాన్ హెూళ్లు గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, మురుగు నీటిని ఎస్టీపీల ద్వారా శుభ్రం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ల సామర్థ్యం పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా కాలం చెల్లిన పైప్ లైన్ల మార్పునకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఇక క్షేత్రస్థాయి పనులపై జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షణ చేయనున్నామని, సీవరేజ్ సమస్య 3 నెలల్లో 30 శాతానికి తగ్గించాలదే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం వెంకటేశ్వర్లు ,మేనేజర్లు సుబ్రమణ్యం, పూర్ణేశ్వరి, సునీత నాయకులు ,కార్యకర్తలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

**కురవి అక్టోబర్ 2: మన సాక్షి**



మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కురవిమండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరభద్రం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి మహాత్మా గాంధీ గొప్ప నాయకుడని న్యాయశాస్త్ర గ్రాడ్యుయేట్ గొప్ప చదువులు చదివి జైనమతాన్ని అనుసరించేవారని అన్నారు. గాంధీ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి దేశప్రజలను చైతన్యవంతులను చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. గుజరాత్ రాజధాని నగరమైన అహ్మదాబాద్లో 1951లో అన్ని కులాలు, మతాల వారికి ఉమ్మడిగా ఉండే ఆశ్రమాన్ని స్థాపించాడని, ఈ ఆశ్రమంలో ఆయన మంచి జీవితాన్ని గడిపారని తెలిపారు. 1932లో, అంటరానివారిని వేరు చేయాలనే బ్రిటిష్ వారి నిర్ణయాన్ని కాపాడేందుకు గాంధీజీ 6 రోజుల నిరాహార దీక్ష చేపట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆవేరే మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్, డోర్నకల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ సుధాకర్ నాయక్, చిన్నం గణేష్ ,మాజీ గుడి చైర్మన్ రాము నాయక్ ,మాజీ సర్పంచ్ తుకారం నాయక్, బాదే వీరభద్రం, మీర్యాల లక్ష్మయ్య ,బెడద వీరభద్రం, ఆనందం ,కామెళ్ళ వీరన్న, వినయ్ ,శరత్ ,శ్రీధర్, సుమన్ ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు

**రామసముద్రం,అక్టోబర్ 02, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు దేశ స్వాతంత్ర్య సముపార్జనలో అలుపెరుగని పోరాటం చేసి మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర దేశ స్వాతంత్ర్య ఎంత బలంగా కోరుకున్నారో గ్రామా స్వరాజ్యాన్ని అంతే కోరుకున్న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలలో మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ దేశ స్వాతంతదేశ స్వాతంత్ర్యం ఎంత బలంగా కోరుకున్నారో, గ్రామా స్వరాజ్యాన్ని అంతే కోరుకున్న మహెూన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడులలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాత్ముడి చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ గత గాంధీజీ దేశ స్వాతంత్ర్యాన్ని ఎంతగా కాంక్షించారని, గ్రామ స్వరాజ్యాన్ని అంతకంటే ఎక్కువగా ఆకాంక్షించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు ఎస్ రెడ్డి సాహెబ్ తోపాటు నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్ ఖాన్, రామసముద్రం మండల అధ్యక్షులు ఖాదర్ బాషా, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మీనా కుమారి, మైనారిటీ వైస్ చెర్మన్ డాక్టర్ ఎస్.కె.బాషా, రవీంద్ర, సోమశేఖర్, ఈశ్వరమ్మ, శరత్ కుమార్ రెడ్డి, మహమ్మద్ అలీ, మహబూబ్ పీర్, అర్ నాగరాజు, పాలేటి, నాగరాజ, సోను తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ అడుగుజాడలో యువత నడవాలి

**దేవరకొండ,అక్టోబర్ 02,మన సాక్షి :**



మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం మహాత్ముడికి ఇచ్చే ఘనమైన నివాళి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని, అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహెూన్నత వ్యక్తి జాతిపిత గాంధీమహాత్ముడేనన్నారు. సామాజిక రుగ్మతలు లేకుండా దేశం ఆభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసిన మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నేటి తరం యువత నడవలన్నారు. సత్యం , అహింసా, ధర్మం, మార్గాలలో నడిచిన బాపూజీ కుల, మతవర్గ విభేదాలు లేని ఆభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమరులయ్యారన్నారు. అందుకే గాంధీజీని నేటికి ప్రపంచ వ్యాప్తంగా కోలుచుకుంటారన్నారు అన్నారు. వారిని జాతిపితగా కొలుస్తామని ఉద్బోదించారు. సామాజిక మార్పు కోసం ఆయన అహర్నిషలు శ్రమించారని గాంధీచూపిన బాటలో నడవటానికి ప్రతి ఒక్కరూ శాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

**శాలిగౌరారం,అక్టోబర్ 02,మన సాక్షి:**



శాలిగౌరారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నేబోయన సుధాకర్,భైరవుని బండ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండ రేణుక అశోక్ రెడ్డి ల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గంలో భారత స్వతంత్యం సాధించిన మహాత్మా గాంధీ ఆదర్శప్రాయులు అని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా కూడా నేడు అహింస సిద్ధాంతం గాంధీ చూపిన మార్గాన్ని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా భారత మాజీ ప్రధానమంత్రి లాలూ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. లాల్ బహుదూర్ శాస్త్రి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య ,ఎస్సి సెల్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు ఎర్ర చైతన్య , బిసి సెల్ అధ్యక్షులు, పిఏసిఎస్ డైరెక్టర్ నోముల రవి , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మారుపాక శ్రీధర్ , మాధారం మాజీ ఎంపీటీసీ నోముల జనార్దన్ , మాజీ సర్పంచ్ లు అల్లి సైదులు , బెల్లి వీరభద్రం , బొమ్మగాని రవి ,నరిగే శంబయ్య , నిమ్మల కృష్ణమూర్తి , కదారి అంజయ్య , పుల్లూరు దేవేందర్ మంగదుండ్ల శ్రీను,వేముల ఇద్దయ్య ,పడాల రమేష్ , రాచకొండ యాదగిరి ,బోడ దానయ్య , బొడ్డు సోమయ్య,బొడ్డు సోమలింగయ్య , ఎల్లంకి సైదులు, వేముల శ్రీకాంత్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ కన్న కలల సాకారమే లక్ష్యం.

**ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి.**

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 02 మనసాక్షి :-**



మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా గాంధీనగర్ లోఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వతంత్రం సాధించిపెట్టిన మహాత్మా గాంధీ మరి సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి ,వైస్ చైర్మన్ పునంగిరి హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, మరియు వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ శరణప్ప, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బండి వేణుగోపాల్ సుధాకర్ సరఫ్ నాగరాజ్, నాయకులు మనోహర్ గౌడ్, బోయ రమేష్,డా. సాయిబాబు,యూసఫ్ తాజ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**నడిగూడెం,అక్టోబర్ 02,మన సాక్షి :**



క్రీడలో మానసిక ఉల్లాసాన్ని,శరీర దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర పీసీసీ డెలికేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, ఎస్ ఐ జి.అజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తున్నందున యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందిస్తూ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రీడా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. క్రీడాకారులు ప్రతిష్టలకు పోకుండా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుమతి దాతలు అట్లూరి నాగేందర్ రెడ్డి, పుట్టా రమేష్, బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దున్న శ్రీనివాస్, వేపూరి సుధీర్, బాణాల నాగరాజ్, కాసాని శివలింగం,గుండు లింగరాజ్, చిల్లంచల్ల సత్యనారాయణ రేపాల పురుషోత్తం, పాతకోట్ల నాగేశ్వరరావు, దున్నా లింగయ్య, పల్లపు శీను,పందిరి లక్ష్మీనరసింహా రెడ్డి, గుండు విజయ రామారావు, పాతకోట్ల రాము, ఎలుగూరి నాగరాజు, వల్లెపు శ్రీను, పల్లపు తిరుమలేష్, పిఎసిఎస్ డైరెక్టర్ దున్న వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు మేరాజుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పేరెల్లి కోటి, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం డివిజన్ అధ్యక్షులు పాతకోట్ల ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు పల్లపు నాగేశ్వరరావు, నిర్వాహకులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మండవ నరసయ్య,పల్లపు గోపాల్,జూలూరు వీరాచారి,ఏలుగూరి సతీష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులు

**చింతపల్లి,అక్టోబర్ 02, మన సాక్షి:**




జాతిపిత మహాత్మా గాంధీ 155వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ మాట్లాడుతూ అహింస ఆయుధంతో భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సహాయ నిరాకరణ, దండి ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి ఎన్నో మహత్తర ఉద్యమాలను ఆయన నాయకత్వం వహించాడని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశంలో శాంతియుతంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మందిని సమీకరించాడని అన్నారు. స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటంలో సత్యం, స్వావలంబన దిశగా గాంధీ చూపిన మార్గం అనునిత్యం ఆచరణీయమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పానుగంటి మల్లయ్య, చిదేళ్ళ వెంకటేశ్వర్లు, ఇమ్మడి భద్రయ్య, గోవిందు కొండయ్య, సముద్రాల ప్రభాకర్, గుద్దేటి జంగయ్య, వైస్ చైర్మన్ రహమత్ అలి, గాజుల మురళీ, పొన్నబోయిన సైదులు, తౌఫిక్ ఖాద్రి, గుద్దేటి జంగయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు

**రామసముద్రం,అక్టోబర్ 02, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం,పోలీస్ స్టేషన్, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు పార్టీలకు చెందిన నాయకులు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వారు చేసిన సేవలను కొనియాడుతూ వారి ఆశయాలకు అనుగుణంగా యువత పనిచేయాలని కోరారు. ఈ జయంతి వేడుకల్లో తాహిసీల్దార్ నిర్మలాదేవి,ఎంపీడీవో భాను ప్రసాద్ , ఎస్సై సి. వెంకట సుబ్బయ్య, విద్యుత్ కార్యాలయం ఏఈ మస్తాన్ వల్లి ఆర్యవైశ్య సంఘ నాయకులు , వివిధ పార్టీలకు , ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్ లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సీఐని కలిసిన కన్జ్యూమర్ అధ్యక్షుడు నారాయణరెడ్డి

**తిరుమలగిరి( సాగర్)అక్టోబర్ 02, మన సాక్షి:**

ఎస్సై నుంచి సీఐగా ప్రమోషన్ పొందిన శ్రీనివాసులు నాయక్ ను నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోడుమూరు నారాయణరెడ్డి శాలువతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు సీఐగా ప్రమోషన్ పొందిన సందర్భంగా స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు

# నేటి నుండి శక్తిపీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రుల బ్రహ్మోత్సవాలు.

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 02 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో గల శక్తిపీఠంలో నేటి నుండి ఈ నెల 12 శనివారం వరకు శ్రీదేవి నవరాత్రుల బ్రహ్మోత్సవాలు జరుగుతాయని శక్తిపీఠం వ్యవస్థాపకుడు శాంతానంద్ పురోహిత్ బుధవారం తెలిపారు. ఈనెల 4న సామూహిక కుంకుమార్చన, 8న సామూహిక లలిత సహస్రనామ పారాయణం, 9న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం 11న అమ్మవారికి ఒడిబియ్యం నింపే కార్యక్రమం, 12న శ్రీదేవి శరన్న రాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందని, తదనంతరం ఆయుధ పూజా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో హాజరై శ్రీదేవి శరన్నవరాత్రుల బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

# ఉపాధి హామీ పథకం పనులపై గ్రామ సదస్సు

**రామసముద్రం,అక్టోబర్ 02, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులపై ఉపాధి హామీ పథక సిబ్బంది గ్రామసభ నిర్వహించారు. పెద్దకురపల్లె పంచాయతీ తిరుమల రెడ్డి పల్లెలోని గ్రామ సచివాలయంలో బుధవారం సర్పంచ్ రెడ్డెప్పనాయు అధ్యక్షుతన గ్రామ సభ నిర్వహించారు గ్రామ సభ. ఈసందర్భంగా ఉపాధి హామీ పథక సిబ్బంది మాట్లాడుతూ గ్రామాలలో మురికి కాలువలు,సి సి రోడ్లు,ఇంకుడు గుంతలు, వ్యవసాయానికి సంబంధించిన పండ్లతోటల పెంపకం,పొలం గట్లపై చెట్లు నాటడం,కందకాలు తవ్వడం తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులకు సంబంధించి ప్రతిపాదనలు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నీకల్ అసిస్టెంట్ గీత , ఫీల్డ్ అసిస్టెంట్ కుర్షద్ అలీ, సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు, సెక్రటరీ బానుమూర్తి, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం సామాజిక బాధ్యత: మున్సిపల్ చైర్ పర్సన్

**శంకర్‌పల్లి: అక్టోబర్ 02: (మన సాక్షి):**

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హి 2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం
ఆమె శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేవలం మొక్కలు నాటితే సరిపోదని చెట్లుగా ఎదిగేంత వరకు పరిరక్షించినప్పుడే బాధ్యత నెరవేరినట్లని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



**అడవిదేవులపల్లి,అక్టోబర్ 02, మన సాక్షి:**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలు నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ గాంధీ 155 వ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధేయవాదన్నీ పునికిపుచ్చుకొని ప్రజాప్రభుత్వంలో గ్రామ స్వరాజ్యం సాధించాలని,ప్రభుత్వం అందించే ఫలాలను ప్రజలకు వారధిగా ఉంటూ మనమంతా పేదల కష్టాలు తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండి నాగేశ్వరరావు,కొర్ర అశోక్ నాయక్,లాలు నాయక్,బండి నరసింహారావు,నారాయణ, మోతిలాల్,దాశ్రునాయక్,గుండా శ్రీను,నాగ,తులస్య,చీరంజీవి,దేశ్య,హాము తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు కృష్ణ కాంత్ ని ఆదర్శంగా తీసుకోవాలి



**అడవిదేవులపల్లి,అక్టోబర్ 02,మన సాక్షి:**

బంగారికుంట తండా గ్రామానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న కుర్ర కృష్ణ కాంత్ నాయకను ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రుడు నాయక్ అన్నారు.ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు హరి కిషన్ అధ్యక్షతన హైదరాబాదులో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్,ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ లు పాల్గొని,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం బంగారికుంట తండా అనే మారుమూల గిరిజన ప్రాంతంలో పుట్టి పెరిగి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి,గిరిజన తండాలోని నిరుపేద విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదుగుటకు ఆర్థిక సహాయం చేస్తూ,సేవా దృక్పథంతో ముందుకు పోతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న కుర్ర కృష్ణ కాంత్ నాయక్ ఆదర్శంగా తీసుకుని, ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కాట్రవత్ రామచంద్రనాయక్,హరికిషన్ నాయక్,సురేష్ నాయక్,టిటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్,భీమ్లా నాయక్,లచ్చిరాం నాయక్,సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సంజీవ్ నాయక్,భీకూ నాయక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎల్పీ నేత జానారెడ్డిని కలిసిన సంజీవ రెడ్డి

**చింతపల్లి,అక్టోబర్ 02,మన సాక్షి:**



దేవరకొండ నియోజకవర్గం లో మార్కెట్ కమిటీ చైర్మన్ నియామక పదవుల లో భాగంగా చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన డిసిసి ఉపాధ్యక్షులు దొంతం అలివేలు సంజీవరెడ్డి లకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రభుత్వం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎల్పీ నాయకులు కుందుర్ జానారెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని వారి ఆశీర్వాదాన్ని అందుకొని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంట దేవరకొండ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ నాయకులు, గుండ్లపల్లి నర్సిరెడ్డి, కొప్పులఅశోక్ గౌడ్, తదితరులు వీరిని కలిసిన వారిలో ఉన్నారు.

# పూలను దేవతగా కొలిచే సంస్కృతి తెలంగాణా ప్రజలది

## - పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట,అక్టోబర్ 02,మన సాక్షి:**



పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతికి,అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా తిన స్వగృహం లో బతుకమ్మను తన సతీమణి లావణ్యతో కలిసి పేర్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ... మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని ప్రకృతిమాతను ప్రార్థిస్తూన్నమన్నారు. బతుకమ్మ పండుగ ప్రారంభం ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**చింతపల్లి,అక్టోబర్ 02,మన సాక్షి:**



నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని దేశం అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలంటే ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఘనత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయునికే దక్కుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం హైదరాబాదులో ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదోన్నతుల, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గిరిజన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిక్కు, సర్పంచ్ పాపా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ బాబురామ్, గిరిజన ఉపాధ్యాయుల బృందం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించడం అభినందనీయం

**నడిగూడెం,అక్టోబర్ 02,మన సాక్షి :**



ఇటీవల ప్రకటించిన డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ సోషల్ సబ్జెక్టులో సూర్యాపేట జిల్లాలో జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించిన నడిగూడెం మండలం, శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కందిమళ్ళ రవి కి జిల్లా స్థాయిలో మొ దటి ర్యాంకు సాధించటం శ్రీరంగపురం గ్రామానికి అభినందనీయం .అందుకు గాను కందిమళ్ల రవి నీ స్నేహితులు అంత కలసి సన్మానించడం జరిగింది... గ్రామంలో ఉద్యోగం రావటం వలన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

**చింతపల్లి,అక్టోబర్ 02,మన సాక్షి:**



మహాత్మా గాంధీ 155 జయంతి వేడుకలు పురస్కరించుకొని చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామపంచాయతీలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్ లు భారత స్వాతంత్ర సమూపార్జన కోసం అహర్నిశలు కృషిచేసి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని ఈ సందర్భంగా వారిని గుర్తు చేశారు. వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరం ముందుకు నడుచుకొని గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కలిసికట్టుగా ఉండి ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి ముందు అడుగు వేద్దాం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాసంక్షేపాలనతో రాష్ట్ర ప్రభుత్వం సుభిష్టంగా ముందుకు తీసుకెళుతుంది అన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు వృద్ధులకు అరటి పండ్లు స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ పకీర, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గంటల చంద్రయ్య, గుణమోని శ్రీనివాస్, బెక్కం శ్రీను గ్రామ ప్రజలు పారిశుధ్య కార్మికులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టుదలతో పనిచేస్తేనే ప్రగతి సాధ్యం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు అక్టోబర్ 02 మనసాక్షి:**




గ్రామ పంచాయతీల అభివృద్ధి సంక్షేమం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పైననే ఆధారపడి ఉందని స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని కడ్తాల్ గ్రామ పంచాయతీ గాంధీజీ విగ్రహ కూడలిలో ప్రత్యేక అధికారిని సుజాత అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామసభలో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక అధికారిని పద్మ కౌశిక్ తరుణ్ తివారి టిఎస్ఐఆర్డి అధ్యాపకులు అనిల్ కుమార్ కన్నయ్య విద్యులత డిఎల్ పిఓ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎంపిక చేయబడిన 750 ఆదర్శ గ్రామ పంచాయతీలలో కడ్తాల్ గ్రామ పంచాయతీ ఎంపిక కావడం చాలా సంతోషమని గడిచిన పాలక మండలి సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యుల సహకారంతోనే ఇది సాధ్యమైందని పలువురు నేతలు కొనియాడారు.ఆదర్శ గ్రామ పంచాయతీగా ఎంపికై నందున కడ్తాల్ గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. .ఈ కార్యక్రమానికి కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్, చైర్మన్ గంప వెంకటేష్, జడ్పిటిసిలు దశరత్ నాయక్, ఉప్పల వెంకటేష్ ఉప సర్పంచులు రామకృష్ణ, జంగారెడ్డి,మాజీ వార్డు సభ్యులు మల్లప్ప,రవీందర్ రెడ్డి, లింగప్ప,నరసింహ, బిక్షపతి,రామచంద్రయ్య, క్యామ ఎట్టమ్మ, దీపికా రెడ్డి, అశోక్,నరేందర్ రెడ్డి,అంజూమ్ బేగం,గ్రామ పెద్దలు ఆంజనేయులు,లాయక్ అలీ, రాఘువేందర్,వెంకటయ్య గౌడ్,దాసు, పంచాయతీ కార్యదర్శి రాఘువేందర్,లు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**అడవిదేవులపల్లి,అక్టోబర్ 02,మన సాక్షి:**



మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురేష్ బాబు,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎండి మొహోసిన్ బిన్ అహ్మద్, అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య, బంగారి కుంట తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్ లు జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎంపీడీవో స్వచ్ఛతా హిసేవా కార్యక్రమములో భాగంగా అమ్మ పేరుపై ఒక మొక్క నాటడం జరిగింది. అడవిదేవులపల్లి,బంగారికుంట తండా గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామ సభకు హాజరై మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లేబర్ బడ్జెట్ ప్రణాళిక తయారీ విషయమై తగు అవగాహన కల్పించడం జరిగింది. అట్లాగే స్వచ్ఛతా హిసేవా కార్యక్రమములో భాగంగా గ్రామములో పారిశుద్ధ్య పనులు చేపట్టిన పారిశుద్ధ్య సిబ్బందికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో సూరనాయక్, సయ్యద్ అమిర్, వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పి.దుర్గయ్య, బంగారిగుంట తండా గ్రామ పంచాయతి సెక్రటరీ బిక్షపతి, సిఓ వై.ఉమ మహేశ్వర్,బిల్ కలెక్టర్ ఎం రవికుమార్,ఇంచార్జి పిఎస్ చాంప్ల తండ,ఫీల్డ్ అసిస్టెంట్ హరికృష్ణ ప్రసాద్ సీనియర్ మేట్ రంగా, బాలు,చిన్న,ఆంజనేయులు, తార్య అంగన్వాడి టీచర్ పద్మ,ఆశ వర్కర్లు లక్ష్మీ,ఝాన్సీ గ్రామ పంచాయతీ సిబ్బంది ముని హరి అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ ఉపాధి హామీ కూలీలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**దేవరకొండ,అక్టోబర్ 02,మన సాక్షి :**



దేవరకొండ పట్టణంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఎన్.ఎస్.యు.ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపు మేరకు ఎన్.ఎస్.యు.ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి నాయకత్వంలో నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో ఎన్ ఎస్ యూ ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ అద్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో శాంతియుతంగా అనేక ఉద్యమాల నిర్వహించి దేశ స్వాతంత్రం తేవడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన మహోన్నత వ్యక్తి గాంధీ అని ఆయన అన్నారు. గాంధీ చూపిన మార్గంలో పనిచేసి ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏ పల్లి మండల అధ్యక్షులు మునగాల శివ, భూతం అజయ్ , విజేయుడు, వాల్ సింగ్, ఎలుక జాలెందర్, సయ్యద్ మొయిన్, కుంభం మధు, రామవత్ వంశి, యెనిమల రమేష్, నాగార్జున, రాహుల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యగిరిసూర్యనంది క్షేత్రం లో లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.

**నారాయణపేట టౌన్, అక్టోబర్ 02 మనసాక్షి :-**

జిల్లా కేంద్రానికి సమీపంలో కర్ణాటక రాష్ట్రం సరిహద్దున వెలసిన యానగుంది మాణిక్యగిరి సూర్య నంది క్షేత్రంలో ఈనెల నేటి నుండి ఈనెల13 వరకు లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలతోపాటు దేవిశరన్న వరాత్రి ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. బుధవారం సాయి విజయ్ కాలనీ లో గల ఎవి. మందార్ స్వగృహంలో ఉత్సవ మూర్తి విగ్రహాలతోపాటు మాణికేశ్వరిమాత పాదుకలకు నిర్వహకులతోపాటు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. భజన సంకీర్తనలతో పుర వీదుల మీదుగా ఊరేగింపుతో మాణిక్యగిరి వరకు పాదయాత్ర చేస్తూ తరలి వెళ్లారు. ఈసందర్భంగా మందార్ మాట్లాడుతు బ్రహ్మోత్సవాలతోపాటు నవరాత్రి ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రలు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జొన్నల జయంత్ రెడ్డి నిఖేతన్ బండి, విజయకుమార్ శంకర్, రమేష్, గురు ప్రకాష్ కోర్ వార్, ప్రవీణ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు ..

- బతుకమ్మలు, కోలాటాలతో సంతరించుకున్న పండుగ శోభ

**కురవి, అక్టోబర్ 2. మన సాక్షి:**







రాష్ట్రంలో వైభవంగా, ఎంతో ప్రతీకగా పిలవబడే బతుకమ్మ సంబరాలను తొమ్మిది రోజులపాటు ఘనంగా జరుపుకోనున్నారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలంతా తీరొక్క పూలు తెచ్చి రంగవల్లుల వలె బతుకమ్మలను పేర్చి కోలాటాలు, ఆట, పాటలతో బతుకమ్మ పండుగను వైభవోపేతంగా జరుపుకున్నారు. అనంతరం గ్రామ శివారు పెద్ద చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. రాష్ట్ర సాంప్రదాయలకు తొలి పండుగ గా పిలవబడే ఈ బతుకమ్మ ఉత్సవాలో భాగంగా తొమ్మిది రోజులు పాటు వైభవంగా జరుపుకునే ఈ బతుకమ్మ ఉత్సవాలు మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మగా, రెండవ రోజు, అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ. నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ. ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా ఎంతో సాంప్రదాయ బద్దంగా జరుపుకుంటారు.

**ఎంగిలి బతుకమ్మ అని ఎందుకు పిలుస్తారు**

భాద్రపదం చివరి రోజు లేదా అశ్వయజ మాసం ముందు రోజు బతుకమ్మ మొదలవుతుంది. బతుకమ్మను పేర్చే టప్పుడు తీసుకొచ్చిన పూల కాడలను చేతులతో తుంచి బతుకమ్మ మధ్యలో పేరుస్తారు, మరి కొందరు. కత్తెర తో కాడలను కట్ చేసి పేరుస్తారు మరికొందరు నోటితో కొరికి పూలను పేరుస్తారు. అలా చేస్తే తెచ్చిన పూలు ఎంగిలి అయినట్లుగా భావిస్తారు కనుక అప్పటినుంచి ఎంగిలి పూల బతుకమ్మ గా పిలువబడుతుంది. మరి కొంతమంది బతుకమ్మ కోసం ఒక రోజు ముందే పూలు తీసుకొని ఉంచేవారు. ఒకరోజు ముందు తీసుకొచ్చారు కనుక ఎంగిలిపూలు గా పిలవబడుతుంది. రాష్ట్రంలో పెతర ఆమాస పండుగకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఆరోజు ఆత్మ శాంతి కోసం పిండి పదార్థాలు, మాంసపు వంటలు వండి పెద్దలకు పెడతారు. మాంసాహారాలను ఆరగించిన తర్వాత బతుకమ్మను పేరుస్తారు కనుక ఎంగిలి బతుకమ్మగా పిలుస్తారని ప్రతీక ఉంది. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ బతుకమ్మ సంబరాలను ప్రతి గ్రామంలోని ప్రజలంతా ఘనంగా జరుపుకోవడం వల్ల పండగ శోభ సంతరించుకుంటుందని చెప్పవచ్చు.

## రక్తదానం చేస్తే ఆరోగ్య పరంగా లాభాలు.

ఏబీవీ హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ ఆనంద్ కుమార్, భార్గవి.

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, అక్టోబర్ 02, మనసాక్షి :**



రక్తదానం వల్ల ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని షాద్ నగర్ ఏబీవీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఆనంద్ కుమార్, భార్గవిలు స్పష్టం చేశారు. పట్టణంలోని ఏబీవీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో గాంధీ జయంతి సందర్భంగా యువసత్తా యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీ ఆసుపత్రి సిబ్బందితోపాటు మరికొంతమంది యువతీ యువకులు 52 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ కుమార్, భార్గవిలు మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ఒక గొప్ప పని.. అయితే రక్త దానం చేయడం వల్ల అనేక రకాల సమస్యలు వస్తాయని, రక్తం తగ్గి నీరసంగా మారిపోతామని ఎంతో మంది భావిస్తారని ఇది నిజం కాదని ఆరోగ్యపరంగా రక్తదానం చేస్తే ఎన్నో లాభాలు ఉంటాయని వారు వివరించారు. రక్తదానం చేయడం వల్ల అత్యవసర సమయంలో ఎంతోమంది ప్రజల ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు. రక్త దానం చేయడం వల్ల ఎదుటి వారికి ప్రాణాలు పోయడమే కాదు, మీకున్న కొన్ని ఆరోగ్య సమస్యలు తగ్గిపోతాయని
అన్నారు. రక్త దానం చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందనీ రక్తదానం ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని వివరించారు. అందుకోసమే ప్రతి సంవత్సరం జూన్ 14 న ప్రపంచ రక్త దాతల దినోత్సవం నిర్వహించుకుంటారని రక్తదానం చేయడం వల్ల రక్తదానం చేసే వ్యక్తికి, అలాగే స్వీకరించే వ్యక్తికి సహాయపడుతుందనీ ప్రతి వ్యక్తి ఆరు నెలలకోసారి రక్తదానం చేయవచ్చనీ పూర్తి ఆరోగ్యకరమైన వ్యక్తి ప్రతి మూడు నెలలకోసారి కూడా రక్త దానం చేయవచ్చని వైద్యులు తెలిపారు.



వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో బతుకమ్మ సంబరాలు



## మిర్యాలగూడ మున్సిపాలిటీలో గాంధీ జయంతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 2, మన సాక్షి :**

మిర్యాలగూడ మున్సిపాలిటీలో మహాత్మా గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మ గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమృతం దుర్గసత్యం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈఎస్ఐ హాస్పిటల్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నాచారం,అక్టోబర్02,మన సాక్షి**



భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా సేవా కార్యక్రమముగా నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ప్రభాకర్ ఈఎస్ఐ ఆసుపత్రి పరిసరాలు శుభ్రపరిచి ఆసుపత్రి సిబ్బందికి వైద్య పరికరాలను, పేషంట్ బెడ్స్ ను ,ఆపరేషన్ థియేటర్ సంబంధించిన లైట్లు, మీటర్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ ఆసుపత్రి డాక్టర్ సతీష్, ఆర్ఎంఒ డా.శ్వేతగ, డా.సతీష్, డాక్టర్స్ సూపరింటెంట్ గ్రేస్ మేడం, నర్సులు వైద్య సిబ్బందితో పాటు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఎం ప్రకాష్, ఆర్ మోహన్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, చంద్రమౌళి, రాజిరెడ్డి మంజులవాని, ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి లో బతుకమ్మ సంబరాలు



అర్వపల్లి మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

## ఎంగిలి బతుకమ్మ సంబరాలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 2 మనసాక్షి**



వేంకటేశ్వర కాలనీ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంగిలి బతుకమ్మ సంబరాలు. పేతారామస సందర్భంగా తెలంగాణ లోని అతి పెద్దపండగ బతుకమ్మ. జవహర్ నగర్ మున్సిపల్ సర్కిల్ బాలాజీ బాలాజీ నగర్ లోని వేంకటేశ్వర కాలనీలో కాలనీ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబరాలలో కాలనీలోని ఆడపడుచులుమొదటిరోజు ఎంగిలి పువ్వుల బతుకమ్మ ను పేర్చి అట పాటలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ మొగిలి కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి రమేష్, పేసారు ఎల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ చారి నరేష్, దాసరి కృష్ణ, జనరల్ సెక్రటరీ దాసరి సాయిబాబా, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో ఆడపడుచులు పాల్గొన్నారు.




మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ళ గ్రామంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ

## భక్తుల కొంగు బంగారం నవదుర్గ దేవి

నేటి నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

**జగిత్యాల ,అక్టోబర్ 3,(మన సాక్షి):**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. గురువారం శోభాయాత్ర తో మొదలై, సాయంత్రం పలు విధులు గుండా తహసీల్ చౌరస్తా, టవర్ సర్కిల్, కొత్త బస్టాండ్, గోవిందు పల్లి మీదుగా దేవాలయంలోకి చేరుతుంది. గత 28 సంవత్సరాల నుండి ఆలయంలో అమ్మవారిని మట్టితో తయారు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి మహా కలశ స్థాపన, దీక్షలు కార్యక్రమాలతో ఈనెల 7 గురువారం నుండి 12 శనివారం విజయ దశమి వరకు ఆలయంలో తొమ్మిది రోజుల పాటు వేడుకలను వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు అన్ని సిద్ధం చేశారు. అలాగే ఆలయంలో లలిత సహస్ర నామ స్తోత్రం పారాయణం , పాటు నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కలు చెల్లిస్తుండటంతో ఆలయం నిత్యం కిటకిటలాడుతూ ఉంటుంది. తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను దేవాలయంలో బ్రహ్మశ్రీ తిగుళ్ల విష్ణు శర్మ, శ్రీ మాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక, మృత్యుంజయం, సాంబయ్య శర్మ, ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించనున్నారు.ఈసందర్భంగా అమ్మవారి ఆలయంలో అన్ని సౌకర్యాలు భక్తులకు నవదుర్గ సేవా సమితి కార్యవర్గ సభ్యులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## మిర్యాలగూడలో ఆటపాటలతో బతుకమ్మ

**మిర్యాలగూడ, అక్టోబర్ 2. మన సాక్షి :**



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం తో పాటు పరిసర గ్రామాలలో పూల పండుగ బతుకమ్మ పండుగ బుధవారం ప్రారంభమైంది. ఎంగిలిపువ్వు బతుకమ్మతో మహిళలు బతుకమ్మ పండుగను ప్రారంభించారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సీతారాంపురం, వాసవి కాలనీ, కన్యకా పరమేశ్వరి టెంపుల్ ప్రాంగణం, ప్రతి కూడలిలో మహిళలు బతుకమ్మలు ఆడారు.

## హైడ్రాకు మరిన్ని అధికారాలు

**హైదరాబాద్:** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ హైడ్రాకు హై పవర్స్ వచ్చాయి. హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇకపై హైడ్రాకు ప్రత్యేక చట్టం కల్పించారు. మున్సిపల్ చట్టంలో 374 – బీ సెక్షన్ చేరుస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను కేబినెట్ ఆమోదం తెలపడంతో ఫైల్‌ను రాజ్ భవన్‌కు పంపింది. ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. గవర్నర్ వ్యక్తం చేసిన పలు సందేహాలకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ వివరణ ఇచ్చారు. ప్రభుత్వ వివరణలతో సంతృప్తి చెందిన గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్ ÷ల్‌పై సంతకం చేశారు. దీన్ని రాజ్ భవన్ వర్గాలు అధికారికంగా వెల్లడించాయి. జీహెచ్ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఓఆర్ఆర్ పరిధి వరకు ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు పరిరక్షిస్తూ సర్వాధికారాలు ఇచ్చేలా చట్టం రూపొందించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, వాల్టాయాలోని అధికారాలు హైడ్రాకు బదలాయించారు. కాగా మూసీ సుందరీకరణలో మరో అడుగుపడింది. డ్రోన్ సర్వే ద్వారా గుర్తించిన నదీ గర్భం (రివర్ బెడ్)లో ఉన్న ఇళ్ల కూల్చివేత మొదలైంది. స్వచ్ఛందంగా తరలివెళ్లినవారి నివాసాలను తొలగిస్తున్నారు. వీరికి డబుల్‌బెడ్ రూం ఇళ్ల తాళాలు అప్పగించాకనే.. మూసీలో ఖాళీ చేసిన
ఇళ్లను పడగొడుతున్నారు. ప్రజలు నివసిస్తున్న వాటి జోలికి వెళ్లడం లేదు. మంగళవారం రెవెన్యూ అధికారులు, పోలీసుల పర్యవేక్షణలో హైదరాబాద్‌లోని నాంపల్లి, సైదాబాద్, హిమాయత్‌నగర్ మండలాల పరిధి శంకర్‌నగర్, వినాయక వీధిలో ఇళ్ల కూల్చివేత చేపట్టారు. ఈ ప్రాంతాల్లో 333 నిర్మాణాలుండగా 300 ఇళ్లకు రివర్ బెడ్ మార్కింగ్ పెట్టారు. 83 ఇళ్లను పడగొట్టినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఎక్కువగా రేకుల షెడ్లు ఉన్నాయి. ఇరుకు గల్లీల్లో ఉండడంతో పొ÷–లకెయిన్లు లేకుండా కూలీలను ఏర్పాటు చేసి నెమ్మదిగా పడగొడుతున్నారు. ఇంటి సామగ్రిని తీసుకెళ్లేందుకు నిర్వాసితులకు అవకాశం కల్పించారు.

## ప్రభుత్వ భూమి హద్దులు గుర్తించాలని వినతి

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, అక్టోబర్ 02, మనసాక్షి :**



షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీఖ్ అహ్మద్ పటేల్, మాజీ సర్పంచ్ బీజ్యారపు అంజయ్య ఆధ్వర్యంలో తహసిల్దారుకు వినతిపత్రం అందజేశారు. సర్వే నెం 163,164 గల పట్టా భూమిని సర్వే చేసి ప్రక్కనే ఉన్న ప్రభుత్వ భూమి హద్దులను గుర్తించి బౌండరీలను ఫిక్స్ చేయాలని కేశంపేట్ మండలం తహసిల్దార్ మీర్ ఆజం అలికు లిఖితపూర్వక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఫీఖ్ అహ్మద్ పటేల్, బీజ్యారపు అంజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని రక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు.

## జనేయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 02, మన సాక్షి:**



మిర్యాలగూడలోని జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను జనేయత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గాంధీ చిత్రపటానికి జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు రఫీ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో శాంతియుతంగా అనేక ఉద్యమాలు నిర్వహించి దేశ స్వాతంత్రం తేవడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన మహెూన్నత వ్యక్తి గాంధీని ఆయన అన్నారు. గాంధీ చూపిన మార్గంలో పనిచేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం పండ్ల పంపిణీ ,సీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కలిగి ఉన్నప్పుడే

# నిజమైన స్వాతంత్రం

## ప్రిన్సిపల్ సెషన్స్ జిల్లా జడ్జి ఎం .నాగరాజు



నల్లగొండ, అక్టోబర్ 2, మన సాక్షి: గాంధీ జయంతి ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నల్గొండ జిల్లా జైలులో ఏర్పాటు చేసిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి జిల్లా జడ్జి నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన జైలు ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జైలులో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా జడ్జి నాగరాజు మాట్లాడుతూ చెడును వదిలి మంచి మార్గంలో పయనించడానికి ప్రతి ఒక్కరూ సమాజానికి అనుగుణంగా ఉండాలని అన్నారు. చేసిన తప్పు మళ్ళీ చేయకుండా, తప్పును సరిదిద్దుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా సత్ప్రవర్తన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఖైదీలకు సూచించారు. జైలులో ఖైదీలకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వాటన్నింటినీ ఉపయోగించుకుని సత్ప్రవర్తనతో బయటికి వచ్చి సమాజానికి ఉపయోగపడాలన్నారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను ముఖ్యమైన దినాలలో జైలు నుండి విడుదల చేయటం జరుగుతున్నదని, అలాగే అండర్ ట్రయల్ మీటింగ్ ల సమయంలో వారి సత్ప్రవర్తన ఆధారంగా బెయిల్ ఇవ్వడం,లేదా శిక్ష తగ్గించడం వంటివి చేయడం జరుగుతున్నదని, కాంపౌండబుల్ కేసుల్లో సైతం ఈ అవకాశం ఉన్నట్లు తెలిపారు .సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ తప్పులు అందరూ చేస్తారని చేసిన తప్పును పశ్చాత్తాపంతో ఆ తప్పును సరిదిద్దుకొని, తిరిగి చేయకుండా . ఉండాలన్నారు. జీవితం ఒకటే ఉంటుందని, ఎంతమందికి మంచి చేశామన్నదే ముఖ్యమని ,జైలు జీవితం తర్వాత సమాజానికి ,కుటుంబానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఖైదీలు బయటికి రావాలని కోరారు .ఖైదీల సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం జిల్లా జడ్జి ఆధ్వర్యంలో నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి లోటు రానివ్వమని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, గాంధీ సిద్ధాంతాలను అందరూ అనుసరిస్తే ఎలాంటి సమస్యలు ఉండవని, ముఖ్యంగా సత్యాగ్రహం అహింస, సాధారణ జీవితం గడపడం, సొంతంగా తన కాళ్లపై తాను బ్రతికేందుకు ప్రయత్నించడం, సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి మాట్లాడుతూ గాంధీజీ చెప్పిన విధంగా లక్ష్యం చేరుకునేందుకు మంచి దారిని ఎంచుకోవాలని, అటువైపుగా అడుగువేయాలని అన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు పునరంకితం చేసుకోవాలని కోరారు. 12 వ బటాలియన్ కమాండర్ సత్య శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యలు వచ్చినప్పుడు ఓపికతో ఉండి సరైన మార్గంలో వెళ్తే ఎలాంటి తప్పులు జరగవని అన్నారు.జిల్లా జైల్ సూపరింటెండెంట్ ప్రమోద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు , జిల్లా జైలర్ బాలక ృష? , ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ పాటల పుస్తకం మహిళలకు ఎంతో ఉపయోగకరం



సూర్యాపేట అక్టోబర్ 02 మనసాక్షి : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబే బతుకమ్మ పండుగకు ముఖ్యంగా కావలసింది పాటలని అలాంటి పాటలు నేడు సెల్ ఫోన్లలో డీజేలలో వస్తున్నాయి తప్ప పుస్తక రూపంలో దొరకడం లేదని ఎస్ ఫౌండేషన్ చైర్మన్, గుంటకండ్ల సునీత అన్నారు. శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం ప్రచురించిన బతుకమ్మ పాటల పుస్తకాన్ని బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని క్యాంపు కార్యాలయంలో మహిళలతో కలిసి ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. గతం లో బతుకమ్మ పాటల పుస్తకాలకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని, పండగ సమయంలో పుస్తకాలు కొనుగోలు చేసి పాటలు నేర్చుకునేందుకు మహిళలు పోటీలు పడే వారన్నారు. ప్రస్తుతం సీడీలు సెల్ ఫోన్ లలో పాటలు వస్తుండడంతో పుస్తకాలు కనుమరుగయ్యాయని అన్నారు. బతుకమ్మ పాటల పుస్తకాలు కనుమరుగవుతున్న సమయంలో మంచి ఆలోచన చేసి బతుకమ్మ పాటల పుస్తకాన్ని రూపొందించిన శ్రీ వాసవి సేవా సమితి సంస్థ ను ఆమె అభినందించారు. ఈ బతుకమ్మ పాటల పుస్తకాన్ని జిల్లా కేంద్రంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర? శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు బతుకమ్మ పాటలు ఎంతో అవసరమని అలాంటి పాటల పుస్తకాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో రూపొందించి ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. పట్టణ ప్రజలు మహిళలు ప్రశాంత వాతావరణంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను జరుపుకోవాలని కోరుతూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్పర్సన్ ఉప్పల లలిత ఆనంద్, మహిళా నాయకురాలు మొరిశెట్టి సంధ్యారాణి, గండూరి పావని, నిమ్మల స్రవంతి, సల్మా మస్తాన్, విజయ, వల్దాస్ సౌమ్య,ఆకుల రాధిక, బచ్చు నీరజ, ఓరుగంటి లావణ్య, కక్కిరేణి విజయలక్ష్మి, వాంకుడోతు పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారం పంపిణి

సూర్యాపేట అక్టోబర్ 02 మనసాక్షి

అక్టోబర్ 02 మహాలయ అమావాస్య (పితృ పక్ష అమావాస్య) సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జర్నలిస్ట్ రంగు ముత్యంరాజు ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణి చేశారు. పట్టణం వివిధ కూడళ్ళలో, దేవాలయం వద్ద ఉండే అభాగ్యులకు, నిరాశ్రయులకు అల్పాహారం, వాటర్ బాటిల్, బిస్కెట్ లు అందజేశారు. ఈ సందర్భంగా రంగు ముత్యంరాజు మాట్లాడుతూ ప్రతి నెల వచ్చే అమావాస్య కంటె మహాలయ అమావాస్య కు ప్రత్యేకత వుందని, కుటుంబంలో స్వర్గస్తులైన పెద్దల ఆత్మశాంతి కోసం మహాలయ అమావాస్య రోజున దానం చేయడం సంప్రదాయంగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పతంజలి ఆయిల్ పామ్ జూనియర్ మేనేజర్ లు బొబ్బిలి వినాయక, వి శశి కుమార్, రంగు సాయి ప్రీతి తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ జయంతి



ధర్మారం,అక్టోబర్, 2, మన సాక్షి ప్రతినిధి. లయన్స్ క్లబ ఆధ్వర్యంలో ధర్మారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి సేవలను కొనియాడిన లయన్స్ ఇంటర్నేషనల్ 320 జి రీజనల్ చైర్మన్ తస్నీరు రాజేందర్, జోన్ చైర్మన్ డాక్టర్ కామనీ శ్రీనివాస్, కార్యదర్శి ఎండి ముజాహిద్, రీజినల్ కార్యదర్శి పుచ్చకాయల మునిందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ 3 నాడెం శ్రీనివాస్, చింతపండు నర్సింగం, కొత్త మోహన్, మిట్టపల్లి చంద్రకాంతరెడ్డి, ఈగం ప్రసాద్, అక్కినపల్లి చంద్రయ్య పాల్గొన్నారు ఈరోజు గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా , ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్, తస్నీరు రాజేందర్ ,జోన్ చైర్మన్ కామిని శ్రీనివాస్ గార్ల నేతృత్వంలో స్థానిక గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి తదుపరి సూర్య నర్సింగ్ హోమ్ నందు , ఆస్పత్రిలో గల పేషెంట్లకు ఫ్రూట్స్ మరియు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ముజాహిద్, ట్రెజరర్ కట్ట రమేష్, రీజియన్ సెక్రెటరీ మునిందర్ రెడ్డి, విపి3 నాడెం శ్రీనివాస్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చింతపండు నర్సింగం సార్,చంద్రయ్య, కొత్త మోహన్ , ఈగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ శానిటేషన్ సిబ్బందికి సన్మానం



నాచారం,అక్టోబర్02, మన సాక్షి : నాచారం డివిజన్ లో స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని హెచ్ఎంటి నగర్ పార్కు వద్ద ఏర్పాటుచేసిన గాంధీజీ చిత్రపటానికి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నాచారం డివిజన్లోని ఉత్తమ శానిటేషన్ సిబ్బందిని, ఉత్తమ స్వచ్ ఆటో సిబ్బందిని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ముత్యంరెడ్డి, బుచ్చిగౌడ్, విఠల్ యాదవ్, చంద్ర, కిట్టు, సుగుణాకర్, ఆంజనేయులు, మహేష్, జవాన్ శ్రీశైలం, ఎస్ఎఫ్ఏ లు రాజేష్, యాకస్వామి, బులక్ష్మి మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి.పి కార్యాలయంలో గాంధీ జయంతి



మందమర్రి రూరల్ అక్టోబర్ 2 మన సాక్షి :
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులు మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించారు బుధవారం రోజు గాంధీ జయంతి సందర్భంగా ఎంపీపీ కార్యాలయం సమావేశ మందిరంలో గాంధీజీ చిత్రపటానికి ఎం.పీ.డీ.వో రాజేశ్వర్ ఎం.పీ ఓ కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏ.పీ.వో రజియా .పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ క్లస్టర్ వాలీబాల్ టోర్నమెంట్ కు సెయింట్ పీటర్స్ విద్యార్థులు



నాచారం,అక్టోబర్02, మన సాక్షి : సీబీఎస్ఈ క్లస్టర్ జోనల్ వాలీబాల్ టోర్నమెంట్ లో నాచారం సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఆడనున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రి లో 4రోజుల పాటు జరిగే టోర్నమెంట్ లో వివిధ ప్రాంతాల నుండి 120 జట్లు పాల్గొంటాయని ట్రైనర్ సందీప్ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో తమ విద్యార్థులు ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఉనిత్, భార్గవ్ తేజ, జస్మిత్ సాయి, సాయి వివేక్, అవినాష్, హజ్రల్, శ్యామ్ సుందర్ లు టోర్నమెంట్ లో ఆడనున్నారు.

### ఒకే ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి..

# పేదింటి యువకుడి ఎంపిక



అర్వపల్లి అక్టోబర్ 2 మనసాక్షి : ఈనెల 30 న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి ఫలితాల్లో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ అభ్యర్థి తన సత్తా చాటుకున్నారు.డిఎస్సిలో ఎంపికలో భాగమైన ఫిజికల్ డైరెక్టర్(స్కూల్ అసిస్టెంట్) విభాగంలో)జిల్లాలో ఉన్న ఒకే ఒక్క పోస్టుకు అతను ఎంపికై ఆ కుటుంబంలో ఆనందాన్ని నింపారు.విద్యాశాఖలో ప్రభుత్వ ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న అభ్యర్థులు ప్రభుత్వం కేవలం 75 రోజుల్లోనే ఫలితాలను వెల్లడించి ఆ పేద అభ్యర్థి కుటుంబంతో పాటు జిల్లాలో ఎంపికైన 386 కుటుంబాల్లోనూ ఆనందాన్ని నింపింది.అందుకోసం ఎంపికైన అభ్యర్థుల ఈనెల ఒకటి నుండి 5 వరకు జిల్లా విద్యాశాఖ వెరిఫికేషన్ ప్రారంభించగా జిల్లాలో బుదవారం ఎస్టిటి అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించింది.కాగా నేటి నుండి (గురువారం) 5 వరకు స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించనుంది.

**జిల్లాకు నిరుద్యోగులకు ఆదర్శమైన ఆ అభ్యర్థి:**

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డి గూడెం మండలం వేల్పుచర్ల గ్రామానికి చెందిన చెరుకు తిరుపతయ్య - భారతమ్మ దంపతుల కుమారుడైన చెరుకు నాగేందర్ ఎం.పిఈడి ట్రైనింగ్ పూర్తి చేశాడు.అందుకు ప్రభుత్వం ఉద్యోగ వేటలో ఉన్న అతను ప్రభుత్వం ఆగష్టు రెన నిర్వహించిన పరీక్ష రాశాడు. కాగా ఈనెల 30 న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో అతను ఫిజికల్ డైరెక్టర్ (స్కూల్ అసిస్టెంట్)పోస్టుకు ఎంపికయ్యారు.అట్టి పోస్టుకి 63 మార్కులతో టాపర్ గా నిలిచి సూర్యాపేట జిల్లాలో ఉన్న ఒకే ఒకటి పోస్టుకు నెంబర్ ర్యాంక్ సాధించడంతో ఎంపికయ్యారు. ఆయన తర్వాతి స్థానాల్లో పీఈటి పోస్టుకు 61.5 మార్కులతో మరో ఇద్దరు ఉమ్మడి జిల్లాలో ఎంపికయ్యారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



ధర్మారం, అక్టోబర్,2, మన సాక్షి ప్రతినిధి : పెద్దపల్లి జిల్లా, ధర్మారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ కి పూలమాలలు వేసి, జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అలయన్స్ క్లబ్స్ ఆఫ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, సౌత్ ఇండియా జాయింట్ ట్రెజరర్ మరియు బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత అలై సిరిపురం సత్యనారాయణ మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీ మనందరికీ ఎంతో ఆదర్శం అన్నారు. ఆయన ఆశయాలు చూపిన మార్గాలు ఆచరించాలని కోరారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జిల్లా -258 రీజనల్ చైర్మన్ అలై తాళ్లపల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ అలై ఎలగందుల అశోక్ మరియు క్లబ్ అధ్యక్షులు అలై మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అలై ఎలిగేటి మహేందర్, కోశాధికారి అలై తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు అలై బొల్లం మల్లేశం, కందుల సతీష్, అలై బైరి చంద్రమౌళి, అలై ఎండి బాబా, గౌరవ సభ్యులు అలై మల్యాల సత్యనారాయణ, అలై కందుకూరి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ, శాస్త్రి జాతికి చేసిన సేవలు మరువలేనివి



మంగపేట,అక్టోబర్2, మన సాక్షి ప్రతినిధి : జాతిపిత మహాత్మా గాంధీ మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మన భారత జాతికి చేసిన సేవలు మరువలేనివని. జాతీయ నిధి అని వారిని స్మరించుకోవటం దేశ ప్రజల విధి అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామం కూడలిలో గాంధీజీ విగ్రహం వద్ద గాంధీ యూత్ కమిటీ అధ్యక్షుడు కటుకూరు సాంబశివరావు, అధ్యక్షతన నిర్వహించిన గాంధీజీ జయంతి వేడుకలకు సాంబశివరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ. అహింసా సిద్ధాంతంతో దేశానికి స్వతంత్రం సిద్ధింపచేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని గాంధీజీ సేవలను కొనియాడారు. అనంతరం వికాస్ అగ్రి ఫౌండేషన్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సాంబశివరెడ్డి ఘనంగా నిర్వహించారు. అనంతరం శాస్త్రి చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో గాంధీ యూత్ అధ్యక్షుడు కటుకూరు సాంబశివరావు, వికాస్ అగ్రి ఫౌండేషన్ ప్రతినిధులు చెట్టుపల్లి తిరుపతిరావు, శేషారెడ్డి, తొండపు సంజీవరెడ్డి, నాసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, షేక్ మదార్ సాహెబ్, సెగ్గెం వెంకటేశ్వర్లు, అప్పిన బోయిన నరసింహారావు, ఉమేష్, జక్కు రాజేంద్రం, ఏలూరు వెంకన్న, దినసరపు సత్యనారాయణ, రెడ్డి, పాల్గొన్నారు.

